ఆరోగ్య ఫార్మసీ.
నందికొట్కూరు, కర్నూలు (ఎ.పి.)
పాము కాటుకు సంజీవి యున్నది. విషమెక్కి, సమాధి స్థితిలోనున్న మనుష్యులు 2 నిముషములకే లేచి కూర్చుందురు. సీసా రు. 3/-లు. (2) స్త్రీల నమ్ము తెల్లచెడుగులు 1½ రోజులకు 90 నాళం బాగు చేసెడి మందు గలదు. సీసా రు. 3/- వేళ అక్కువయినా గుణము చెప్పినట్లే యుండును. పోస్టేజి రు. 1/- అదనము.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 151

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపచేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా - 1.

బుధవారం 2-9-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

వరదనిరోధకపథకాలకుచేసేవ్యయం: కేంద్రానికిరాష్ట్రాలకుచెరిసగంవాటా

కంట్రోల్ బోర్డుకొత్తప్రతిపాదన: ఋణ సహాయం పద్ధతికి ప్రత్యామ్నాయం

ప్రత్యేక 'సెస్' విధింపుపట్ల విముఖత : 4-వ ప్రణాళికలో మొత్తం రు 326 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 :

ముందుముందు రాష్ట్రాలలో తలపెట్టే వరదనిరోధక పథకాల నిర్వహణకు అయ్యేఖర్చులో సగభాగం కేంద్ర ప్రభుత్వం భరించాలని కేంద్ర వరదనిరోధకమండలి సూచించినట్లు తెలిసింది.

ఈ మండలి సమావేశం నిన్న నిక్కడ జరుగు నీటివనరుల శాఖమంత్రి ఎం. వీ. కృష్ణప్ప అధ్యక్షతను జరిగింది. ప్రణాళికాసంఘం ప్రతినిధులూ, కేంద్ర నీటివనరుల శాఖ ప్రతినిధులూ, ఆంధ్ర, అస్సాము, మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర, పంజాబు, ఒరిస్సా, బంగాళా ప్రభుత్వాల ప్రతినిధులూ పాల్గొన్నారు.

వరదనిరోధక పథకాల నిర్వహణకు వలన స్తోమతు రాష్ట్రప్రభుత్వాలకు లేదనీ, ప్రస్తుతం కేంద్రప్రభుత్వం చేస్తున్న ఋణ సహాయం అంత ప్రయోజనకరంగా ఉండటం లేదని ఈ మండలి అభిప్రాయపడింది.

వరదనిరోధక పథకాల నిర్వహణకు వేరే పన్నుద్వారా నిధి ఏర్పరచవలసే సూచన కూడా మండలికి నచ్చలేదట.

నాల్గవ ప్రణాళికలో నిర్వహించవలసిన వరదనిరోధక పథకాలను కొన్నిటిని మండలి ఆమోదించింది. వీటికి 326 కోట్ల రూపాయలు ఖర్చు అంచనా వేశారు. ఇంకా మూడు రాష్ట్రాలు ఎంచే పథకాలను ఆంగీకరిస్తే, పరిశీలించవలసివుంది. వాటివికూడా చేర్చినప్పుడు ఈ మొత్తం పెరుగుతుంది.

దాసుగారి అముద్రిత రచనల ముద్రణ

శత జయంత్యుత్సవములో శ్రీ వెంకటరంగయ్య సూచన

హైదరాబాదు, ఆగస్టు 31 :

[illegible] పితామహా కీ॥ శే॥ ఆదిభట్ల నారాయణదాసుగారి శతజయంత్యుత్సవం ఇవ్వాళ సాయంత్రం రవీంద్రభారతి థియేటరులో అత్యంత వైభవంగా జరిగింది. వలువురు ప్రముఖ నారాయణదాసుగారి బహుముఖ ప్రజ్ఞాధురీణతకు, కవి, గాయక, నటశిఖామణిగా ప్రణామా లర్పించారు. ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య అధ్యక్షత వహించారు. రామలక్ష్మి సోదరీమణుల ప్రార్థనతో సభ ఆరంభమైనది. శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావు సభావదులకు శతజయంత్యుత్సవ సంఘం పక్షమున స్వాగత వచనములు పలికారు.

తొలి సభ పరిషత్తు అధ్యక్షులు శ్రీ గొట్టి [illegible] బహ్మయ్యశతజయంత్యుత్సవాలను ప్రారంభించి మహోపాండితోత్తములు, కవి, గాయక, నటశిఖామణులు కెందరికో పితామహులుగా కీ. శే. ఆదిభట్ల నారాయణదాసుగారికి తమ భక్తి ప్రపత్తులను అరిపించారు. శ్రీ బ్రహ్మయ్య చెప్పారు :—"మహా వీరులను, రాజ్యాంగ సంస్కరణలను, మతకర్తలను, అవతారమూర్తులను మనం ఆరాధించుటకు వారి జయంతులు, వర్ధంతులు పండుగలుగా చేసుకొని జరుపుకుంటున్నాం. దేశ కళలకు, దేశ విద్యలకు ఆంధ్రదేశంలోను, భారత వర్షమునందు ఒక పాడు పూర్వయుగము భాసించినది. తిరిగి అట్టి ఉన్నతస్థితి రావడానికి వంద ఏండ్ల నుండి అన్ని రంగాలలోను అనేక ప్రముఖులు కృషిచేస్తున్నారు. ఆ కృషి ఫలితంగా నేడు స్వరాజ్యాన్ని మనకి సాధించుకొనడమేగాక, ప్రపంచంలో తలఎత్తుకు తిరిగేటట్లుగా సర్వత్ర ముఖాభివృద్ధిపొందుతున్నాం. ఈవందఏండ్ల కృషిచేసిన పితామహుల శతజయంతులు చేపుకుంటున్నాం. వారి కృషిని పరిశీలించుకోవడానికు చేసుకుని వారి గుణ గణములను స్మరిస్తున్నాం. వారి అడుగుజాడల్లో నడిచి, ఇంకను దేశాన్ని పరంతోముఖాభివృద్ధికి శ్రద్ధతో కృషి చేయు పరిస్థితిని కలిగిస్తున్నాడు. మహాకవి కాళిదాస, విశాకవి పింగళి, మహాకవి [illegible] ప్రభుతులు తమ శత జయంత్యుత్సవాలు భారత ప్రభుత్వ ఆదేశానుసారం జరుపుకున్నాం. ఆంధ్రదేశమున శ్రీ కృష్ణదేవరాయల కాలమున అష్టదిగ్గజములతో శోభిల్లుచూ హర్షయుగం విరాజిల్లినది. మరల అట్టి హర్షయుగమును సృష్టించుకోవాలనే మన ఆకాంక్ష.

"గత 100 ఏండ్లుగా మహామహులు చేసిన కృషి ఫలితాన్ని మనం అనుభవిస్తున్నాం. మహర్షి వెంకటరత్నంనాయుడు, ఆధునిక వాగ్గేయకర్త శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు, సామ్యవాద ప్రబోధకుడు శ్రీ గురజాడ అప్పారావుపంతులుగారల శత జయంతులు జరుపుకున్నాం. ఆదిభట్ల నారాయణదాసుగారి జయంతి ఈనాడు జరుపుకుంటున్నాం. దీనికి కారకులైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని అభినందిస్తున్నాను. ఇంకను అనేకమంది వారి మనుకాలీకులు స్మరింపదగినవారు ఉన్నారు. వారి శత జయంతి ఉత్సవాలకు మన ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటారని అనుకుంటాను. సంగీత విద్వాంసులకు ఆదిగురువు శ్రీ సుబ్బరాయ దీక్షితులు గారు. కవితాన్ని ఒక ఉద్యమంగా నడిపి శిష్యపరంపరను కలిగినవారు తిరుపతి వెంకటకవులు. తమురాలంకంటే ఒక యాభై ఏండ్ల ముందు కృషి సాగించినవారు ఉన్నవ లక్ష్మీనారాయణ, శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరిగారలు. పత్రికా నిర్వహణ ద్వారా దేశాన్ని ఉద్ధరించి అనేక మందికి అత్యుత్తమశ్రేణి శిక్షణను, ఉత్సాహాన్ని యిచ్చిన దేశోద్ధారక నాగేశ్వరరావుపంతులు, ముట్నూరి కృష్ణారావుపంతులు, టంగుటూరి ప్రకాశం రావులు త్రయం. రాజకీయవేత్తలకు తర్ఫీదు యిచ్చినవారు దేశభక్తి ఆంధ్ర కేసరులు. వాడుకభాష ప్రపంచమునకులదికర్త గిడుగు రామమూర్తిపంతులుగారు. ఆంధ్ర భాషను తీర్చిదిద్దిన చిలకమర్తి, పానుగంటి, సింహప్రగడయం, శ్రీపాద ప్రభృతులు ఉన్నారు. ఎందరో మహానుభావులు ఉన్నారు. అట్టి మహా మహులను స్మరించి, వారి కృషికి జోహార్లర్పించి, వారికి కృతజ్ఞత తెలుపవలసిన బాధ్యత మనపైన ఉన్నది.

"ఆదిభట్ల నారాయణదాసుగారు వీరందరి గుణ గణాలను, ప్రతిభా విశేషాలను పుణికి పుచ్చుకున్న మహావ్యక్తి. ఆజానుబాహువు. ఉన్నతాధికారం. సుందరరూపం. మంచి గాయకుడు. నవరసములను అభినయ సన్నివేశంలో ఒప్పించగలిగిన మహామహుడు. ఆంధ్రమున జానపద సూక్తులను హరికథలుగా రూపొందించిన ఏకామహుడు ఆయనకు నేటి ఆంధ్ర హరికథకులందర. ప్రత్యక్ష ముగానో, పరోక్ష ముగానో శిక్షణ్యవర మానువులు. అప్ప భాషలో పాండిత్యం, కవిత్వం నేర్చిన దిట్ట. ఇన్ని భాషలోను వాడనకు సిద్ధం కాగలిగిన పంచన్నుడు.

"ఆయన గురువులర్ని సరమామాంబగారే. తల్లి చదువు బిడ్డలకు ఎంత చేయగలవోవారే విదర్శనం. నేటి మహిళామణులు దీనిని గుర్తించాలి. నారాయణదాసుగారి పోదరుడ పేరయ్యగారి ప్రేమయే ఆయనకు శ్రీరామ రక్ష అయినది. వృష్టిభావం, భక్తిభావం ప్రబలుతున్న ఈ రోజుల్లో ఈ సోదర ప్రేమ ఆదర్శప్రాయమైనది.

"దాసుగారి సంగీత, సాహిత్య ఉపాసన వలన ఆయన భాగవతోత్తములుగా చెప్పదగును. భాగవతోత్తముడు పోతనను ఆయన ఆదర్శంగా పెట్టుకున్నట్లు కనిపిస్తున్నది. పోతన ఆదర్శం, దాసుగారి ఆదర్శం భక్తి, ముక్తిగానే కనబడుతున్నది. ఉ మానవ మాత్రులకు తమ కృతులను అంకితం ఇవ్వరాదను శపథం వారిద్దరికి సమానమే. ఇద్దరికీ పరస్పతి సాక్షాత్కారం ఉన్నది. రచన అనేది ఆత్మానందానికి, మోక్షసిద్ధికి జరగాలనేది వారి ధ్యేయం. సంగీత, సాహిత్య, నృత్య అభినయములను తామే ఉపాసించి, దైవమును సాక్షాత్కరింపచేసుకొని, సత్యధర్మ అనుష్టానమునకు, శాంతి స్థాపనకు, పండిత పామర రంజకంగా ఆకర్షించినట్టి మహా మహుడాయన. భూత, భవిష్యత్తు కాలము లందు అట్టి ప్రజ్ఞా నిధులను అశ్చర్యచకితులను చేసిన ఘనుడాతడు.

"హరి కథను ఒక కళగా ఉపాసించి, అరవై ఏండ్లు ఆబాలగోపాలంచే పూజింపబడిన వ్యక్తి ఆదిభట్ల నారాయణదాసు. ఆంధ్రజాతి కవి బ్రహ్మగా తిక్కనను, అయ బ్రహ్మగా నారాయణదాసుగారిని కీర్తించుచున్నది. శారీరక, మానసిక, ఆత్మానందంకలుగజేసే జీవి వారి గ్రంథాలు. ఆయన సత్కవి. మహాకవి. ఋషి కూడా. బహుభాషావేత్త. బహు శాస్త్ర పండితుడు. ఆయనకు ఆత్మ విశ్వాసం మెండు ఆయనను వ్రహ్మాద, నారద, వర్ణారాదులతో చెళ్ళపిళ్ళగారు పోల్చారు. అట్టివారికి ప్రణామాలు అర్పించడంకన్నా నేను చేయుకలిగినది ఏమున్నది? ప్రణామాలను అర్పిస్తూ ఈ శత జయంత్యుత్సవంను ప్రారంభిస్తున్నాను. వారి అడుగుజాడలలో గిరి, సిరి, కథలద్వారా ప్రజానందం కలుగ జేసి తరించవలసిందిగా కోరుచున్నాను.

నేటినుంచి ప్రారంభమవుతున్న శ్రీ శ్రీ ఆదిభట్ల నారాయణదాసుశతజయంత్యుత్సవాలను సందర్భంలో రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ సహా పలువురు పెద్దలు సందేశాలు పంపారు. ఉత్సవ నిర్వహణ సంఘం శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షులుగా శ్రీ బోయి భీమన్న కార్యదర్శిగా ఇదివరకే ఏర్పాటయింది.

సందేశాలు

శ్రీ వి.వి. గిరి: శతజయంత్యుత్సవ నిర్వహణ సంఘాన్ని ఏర్పాటు చేయడం ఎంతయినా సమంజసంగా వున్నది. ఆంధ్రదేశంలో ఇంటింటా ఆయన పేరు తెలుసు. దేశం మొత్తంలో హరికథా కాలక్షేపంవ్యవహారంలో ఆయనకు సాటి లేరు.

శ్రీ ఎస్. భగవంతం: ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతున్నందుకు చాలా సంతోషం. ఉత్సవాలు జయప్రదం కావాలి.

శ్రీ అంపాటి వెంకట్రామయ్య: ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంఘం ఆధ్వర్యంలో తగిన విధంగా ఈ ఉత్సవాలు నిర్వహింపబడడం ఆనందదాయకం. నా శుభాకాంక్షలు.

శ్రీ ఎం. చెన్నారెడ్డి: తెలుగులో హరికథా కాలక్షేపం అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఎంతోవ్యాప్తిలోకితెచ్చినమహనీయుడు ఆయన. కుల, మత, భాషా విభేదాలకు అతీతుడు. సంగీత సాహిత్యాలలో అపారపాండిత్యం గడించాడు. ఉమర్ ఖయాం రుబాయియలను నాలుగు భాషలలోనికి అనువదించి అమూల్యమయిన సేవ చేశారు. ఆయనకు మన జోహార్లు.

శ్రీ బి.ఎస్.మూర్తి: అపారమయిన అనుభవం, విజ్ఞానం గడించి మానవుల అభిరుచులు కనుగొనడంలో ఆరితేరిన ఘటికుడు ఆయన. ఆయన హరికథాకాలక్షేపంతో ప్రజలు ఉరూత్రలూగిపోయేవారు. వారి గేయాలు, పాటలు మన సాహిత్యానికి గొప్ప కానుక. వారు మన మధ్య చిరంకాలం జీవించి ఉన్నారు.

శ్రీ డి.ఎస్. రాజు, శ్రీ ఎ.ఎల్. నారాయణ, శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగారు, మరి పలువురు సందేశాలు పంపారు. రాష్ట్రపతి తమ సందేశంలో తమ శుభాకాంక్షలు తెలిపారు.



పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. విద్యాలంకార్ నాయకత్వాన పంచవర్షప్రణాళిక ప్రచార వ్యవహారాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశీలకబృందం, కేంద్రప్రభుత్వ రేడియో సమాచారశాఖమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి ఆగస్టు 29వ తేదీన తమ నివేదిక అందజేసింది. శ్రీమతి గాంధీ, శ్రీ విద్యాలంకార్ సమక్షంలో ఆ నివేదికను తిలకిస్తున్న దృశ్యం.

రాజధానిలో చిల్లర వర్తకులకు బియ్యం సప్లయి నిలుపుదల

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించడంలేదని ఫిర్యాదు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 1 :

చిల్లర దుకాణాలకు బియ్యం సరఫరా చేయడానికి పూచీపడిన హైదరాబాద్, సికింద్రాబాద్ బియ్యం టోకు వ్యాపారస్తులలోనుంచారు సంఘం స్థాపించిన నాలుగురోజులకే "మాదగ్గర సరుకులేదు. మంత్రిగారు చెప్పినందున మేము మీకు సరుకు ఇవ్వడంలేదు" అని ఉస్మాన్‌గంజ్‌లో ఒక ప్రకటన చేశారు.

తోజా గంటల తరబడి క్యూలో నుంచుని నాలుగురోజులుగా సరుకు తీసుకొనివెడుతున్న చిల్లర వర్తకులు ఇవాళ ఆ బోర్డును చూసి సరుకులు తీసుకోనకుండా వెళ్ళవలసివచ్చింది. జంటనగరాలల్లో రెండువేల చిల్లర దుకాణాలు గోధుమలు దొరకలేదని ముఖ్యమంత్రికి కొందరు వర్తకులు విలేకరులు తెలుపుతున్నారు. ఇవాళ 20 దుకాణాలు తెరిపించాము. 500 టన్నుల గోధుమ విడుదలచేశాము. అందువల్ల గోధుమ దొరకక పోవడమనేది లేదు. ముతకబియ్యం, సన్న బియ్యం, గోధుమలు పుష్కలంగానే వున్నవి. ప్రభుత్వము చెప్పిన ధరలకు వర్తకులచే అమ్మించడానికి వాడకమదార్ల పొకరపు ముకోసమే మేము కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలు చేస్తున్నాము.

వున్నాయి. వాళ్ళు ప్రభుత్వము చెప్పిన ధరలకు అమ్మడంలేనందున వారికి మీరు సరుకు సప్లయి చెయ్యనద్దని మంత్రిగారు మాకు ఆదేశించినందున మేము చిల్లరవర్తకులకు ఇవాళ సరుకు ఇవ్వము అని బోర్డు వేశామని సంఘం కార్యదర్శి ఆంధ్రపత్రిక ప్రతినిధికి ఇవాళ తెలియజేశారు.

బస్తాకు రెండురూపాయల చొప్పున లాభముతో చిల్లరవర్తకుడు తృప్తిపడవలసి మంత్రిగారి అభిప్రాయమని అయితే ఈ రెండు రూపాయలలో రు 1-4-0 సరుకు దుకాణానికి చేరవేయడానికి ఖర్చు అవుతుందనీ మిగతా ముప్పావలాలో చిల్లర వర్తకుడు కొట్టు ఖర్చు, అద్దె గుమాస్తా — ఇవన్నీ చూసుకోవాలనడము సమంజసముగాదని చిల్లరవర్తకులు అంటున్నారు. అయితే జంటనగరాలలో 66 డివిజనులలోను కనీసము రెండేసి చిల్లర దుకాణాలచొప్పున, బాగా వ్యాపారమున్న చోట మూడు, నాలుగు దుకాణాలచొప్పున మొత్తము 200 దుకాణాలకు సరుకు సరఫరా ఇవాళనుంచి చేయడానికి అక్కడ అమ్మకము అజమాయిషీ చేయడానికి తాము పూచీపడ్డామని సంఘ కార్యదర్శి తెలియజేశారు. అయితే మా మూలు వాడకదార్ల కష్టాలనుగూర్చి టోకువ్యాపారస్తుల సంఘంవారిని అడుగగా 'మంత్రిగారు చెప్పినట్టు మేము చేశాము. ఆ సంగతులన్నీ సమాధానము చెప్పవలసింది మంత్రిగారే. కొందరు చిల్లరవర్తకులు ప్రభుత్వము చెప్పిన ధరలకు అమ్ముతున్నవాళ్ళుకూడా లేకపోలేదు" అని చెప్పారు.

"గత నాలుగు రోజులుగా చిల్లర వర్తకులకు 6,500 క్వింటాల్బియ్యం టోకు సంఘంద్వారా విడుదల చేయించాము. అయితే చిల్లరవర్తకులు మర్యాదగా ప్రభుత్వము చెప్పినధరలకు అమ్మడంలేదని మాకు ఫిర్యాదులు వచ్చినవి. అందువల్ల చిల్లరవర్తకులు కూడా టోకు వర్తకులవలె ఒక సంఘంగా ఏర్పడి, వ్యాపారము ప్రభుత్వము చెప్పిన ధరంమేరకు చేయడానికి సిద్ధపడినప్పుడే సరుకు ఇస్తాము. లేకపోతే వెంటనే వేరు ఏర్పాట్లు చేసివేస్తున్నాము," అని ఆంధ్రప్రభేశ్ సహకార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ఇవాళ 'సరుకులేదు' అని ఉస్మాన్‌గంజ్‌లో చిల్లరవర్తకులకు టోకు వర్తకులకు వేసిన బోర్డునుగూర్చి అడుగగా చెప్పారు.

శ్రీ బలరామిరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "జంటనగరాలలో బియ్యం పుష్కలంగా వున్నాయి. 6 వేల క్వింటాల్బు ఫెడరేషన్ వారివద్ద వున్నాయి. ప్రస్తుతప్పుడు సరుకు రాజధానికి వస్తున్నది. ఇప్పుడు 404 చౌక దుకాణాలు పనిచేస్తూనే వున్నాయి. నిన్న

కఠిన చర్యలు

రాష్ట్రాలకు నందా సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 :

సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలను కొనసాగిస్తున్న ముఠాలు, రాష్ట్రాల్లో యింకా ఉన్నాయనీ, ఆయా ప్రాంతీయ మండలుల ఉపాధ్యక్షులు, యీ ముఠాలను ఒకకంట కనిపెట్టి ఉంటూ, వారి ఎత్తులను అణచివేయటానికి గట్టిచర్య తీసుకోవాలనీ, దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా హెచ్చరించారు.

ప్రస్తుత పరిస్థితులలో శాంతిభద్రతల రక్షణ అత్యంత ప్రధానమైనదిగా పేర్కొంటూ, అల్లర్లవేని పాశాత్తుగా చెలరేగనీ, ముందుగా అల్లరి జరిగిసమీదటనే అని సంభవిస్తాయనీ మంత్రి తెలిపారు.

సైప్రస్‌జలాల్లో అమెరికన్ ఆరవ నౌకాదళం ప్రవేశం

నికోషియా, సెప్టెంబర్ 1 : అమెరికన్ ఆరవ నౌకాదళం తాలూకు నౌకలు, సైప్రస్ ప్రాంతీయ సముద్రజలాల్లోకి ప్రవేశించినట్లు రెండు స్థానిక గ్రీకు దినపత్రికలు నిన్న ఏతాకశీర్షికలక్రింద వార్తలు ప్రకటించాయి. ఈ నౌకలు, వాయవ్య సైప్రస్ లోని మన్‌సోరాకు ఏడు మైళ్ళ దూరంలో నిలిచిఉన్నాయని యీ వార్తలు పేర్కొన్నాయి. ప్రాంతీయ జలాల్లోకి ప్రవేశించిన యీ అమెరికన్ నౌకలను సైప్రస్ ప్రభ్వుతానికిచెందిన దినచారవిమానం ఒకటి పొడగట్టి వాటి ఛాయాచిత్రాలు గూడా తీసినట్లు నికోషియా పత్రికలు వెల్లడించాయి.

ఇదిలా ఉండగా గత వారాంతంలో, అధ్యక్షుడు నాసర్‌తో చర్చలు ముగించుకొని యిక్కడికి తిరిగివచ్చిన అధ్యక్షుడు ఆర్చిబిషప్ మెకారియోస్, నేడొక ప్రకటనచేస్తూ సైప్రస్ యిప్పుడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిలో యీ చర్చలకు అత్యంతమైన ప్రాధాన్యం ఉందన్నారు.

ఇంతకుముందు శ్రీ నాసర్, సైప్రస్ అధ్యక్షుని ఆరబ్ రిపబ్లిక్ పర్యటన ముగిసిన సందర్భంలో జారీ చేయబడిన ఒక సమష్టి ప్రకటనలో, సైప్రస్ స్వాతంత్ర్యరక్షణకు పీలైనంతవరకు సమస్త సహాయము చేయగలనని హామీ యిచ్చారు.

అమెరికన్ నౌకలు సైప్రస్ ప్రాంతీయ సముద్రజలాల్లో ప్రవేశించటంపై సైప్రస్ ప్రభుత్వం, నికోషియాలోని అమెరికన్ రాయబారిని సంజాయిషీ కోరుతుందని యీ గ్రీకు వార్తాపత్రికలు సూచించాయి.

సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యీ వార్తలపై వ్యాఖ్యానించటానికి నిరాకరించారు.

తన ప్రాంతీయ సముద్ర జలాల హద్దును 12 మైళ్ళవరకు విస్తరించాలని సైప్రస్ ప్రభుత్వం యిటీవల నిర్ణయించి ఉంది.

గత వారాంతంలో అధ్యక్షుడు నాసర్‌తో మూడురోజులపాటు చర్చలు జరిపిన పిమ్మట అధ్యక్షుడు ఆర్చిబిషప్ మెకారియోస్, అలెగ్జాండ్రియా నుంచి యిక్కడికి తిరిగి వచ్చారు.

ఈ చర్చలపట్ల ఆయన పూర్తి సంతృప్తి ప్రకటించారు.

సైప్రస్‌ను నిస్సైన్యీకరించాలని సూచిస్తూ గ్రీస్ తో బ్రిటన్ ఒక షరతును, ద్వీపంమీద సైనిక స్థావరాలను విడిపించటాన్ని తాను ఆమోదించేదిలేదని ఆర్చిబిషప్ మకారియోస్, అలెగ్జాండ్రియానుంచి బయలుదేరబోయేముందు పత్రికావిలేఖరుల గోష్ఠిలో స్పష్టంచేశారు.

సంయుక్త అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షునితో జరిపిన గోష్ఠిలో అప్రాంతానికి సమష్టి రక్షణను ఏర్పాటుచేసే విషయమైగూడా చర్చించివున్నానని ఆయన తెలియజేశారు. అయితే రక్షణవిషయాన్ని బయటపెట్టటం ఎవరికైనప్పటికీ మంచిదికాదన్నారు.

ఈజిప్టులో జరిపిన చర్చలు ద్విపక్షీయ రీత్యాతో సంప్రతింపులు జరిపే ఆలోచన ఇంకా ఉందా? అన్నప్రశ్నకు "మాకు తోడ్పడటానికి సుముఖంగావున్న ఏదేశంనుంచి అయినా మేము సహాయం స్వీకరించాలి. ప్రాచ్యదేశాలనీ, పాశ్చాత్యదేశాలనీ నియమం ఏమీలేదు. అయితే ఆసహాయం షరతులేవీ లేకుండా లభించాలి" అని సైప్రస్ అధ్యక్షుడు సమాధానం చెప్పారు.



ప్రత్యేకతతో చేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 1171 Greens' Advtg.



తూర్పు మరియు పశ్చిమ గోదావరి, కృష్ణా & గుంటూరుజిల్లాలకు సోల్ స్టాకిస్టులు :
మెసర్స్. స్టాండర్డు ఎలెక్ట్రిక్ కో, పార్కురోడ్డు, విజయవాడ.
—CHARI

విరాళంతముగాను
ఆకర్షణీయముగాను ప్రాయుటకు
ఉలర్
హెంకెల్ పెన్ నిబులు
ఇండస్ట్రియల్ రిసెర్చి కార్పొరేషన్
మద్రాసు-4

ఔషధములు

రిజిష్టరు ఉబ్బసం హిమాలయన్ మూలిక
క్షీరసాయనంతో (ఖీర్) 21-9-64 పౌర్ణమి నాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము వడిసం, వూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Sidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U.P

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

నం. CEW 9/79/63. టెండరు నోటీసు నెం. 8

ఈ క్రింద తెలుపబడినవానిలో ఒక్కొక్క పనికి వేర్వేరు కవర్లలో సీలు వేయబడిన టెండర్లు—పి.డబ్ల్యు.డి., పోస్టేజ్, రైల్వేలు, మునిసిపాలిటీలలో రిజిస్టరుకాబడిన కంట్రాక్టర్లవద్దనుండి నూపరింటెండెంటు యింజినీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్, నారిచే, వారి కార్యాలయమున 28-9-64 తేది మ॥ 3 గంటలవరకు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజున మ॥ 3-30 గంటలకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు యొక్క తరహా	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు మని డిపాజిటు సొమ్ము	టెండరు షెడ్యూలు సప్లయి చేయు తేది
			రు.	రు.	
1.	మహబూబ్‌నగర్ జిల్లా, లోని వనపర్తి వద్దనున్న బస్ డిపోను రీమోడలింగ్ చేయుట	కె-2	5-10	2490/-	15-9-64
2.	నెల్లూరుజిల్లా, కావలివద్ద ఒక బస్‌డిపోనునిర్మించుట(తాపీపనులు)—డిటో—		5-10	782/-	,,
3.	గుంటూరుజిల్లా, గుంటూరులోని డివిజనల్ వర్క్‌షాపుల ఆవరణకు ఫిల్లింగ్, సోలింగ్, మెటలింగ్, మోరమింగ్ మరియు కర్బింగ్ యేర్పాటుచేయుట —డిటో—		5-10	1730/-	,,
4.	గుంటూరు (గుంటూరు జిల్లా) డివిజనల్ వర్క్‌షాపులకు పెంకాకల్ ఆఫీసు మరియు స్టోర్సులో ఒకగ్యారేజిని నిర్మించుట మరియు తాపీపనుల నిర్మాణము —డిటో—		5-10	1083/-	,,
5.	గుంటూరుజిల్లా, గుంటూరులోని డివిజనల్ వర్క్‌షాపులవద్ద ఒక ప్రహరీగోడను నిర్మించుటతోసహా సాధారణ అంశములు —డిటో—		5-10	855/-	,,
6.	చిత్తూరువద్ద ఒక బస్ డిపోను నిర్మించుట — తాపీపనులు —డిటో—		5-10	1058/-	,,

రిజిష్టరు కావట్టి కంట్రాక్టర్లుకూడ, పని వప్పగించుటకు ముందుగనే సాక్సెస్సీ, అనుభవము, మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లను దాఖలుచేసి రిజిస్టరుచేసికొని టెండరుచేయవచ్చును. టెండరు షెడ్యూళ్లకుగాను అయిటము 1కి రూ. 5-10 పైసలు చొప్పున చెల్లించి, 1 వ అయిటమునకు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, (తెలంగాణా), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, వారినుండియు, 2 నుండి 6 అయిటములకు ఎగ్జిక్యూటివ్ యింజినీరు, ఎ.పి. ఎస్. ఆర్. టి. సి. గుంటూరు వారినుండియు, లేక అన్ని అయిటములకు సూపరింటెండింగ్ ఇంజినీరు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, దువారినుండియు అన్ని పనిదినములలోను పొందవచ్చును. సదరుపనులకు సంబంధించిన డ్రాయింగులు పరిశీలన కొరకై, 1 వ అయిటమునకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (తెలంగాణా), ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్ వారి కార్యాలయమువందును, 2 నుండి 6 వరకుగల అయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎ. పి. ఆర్. టి. సి. గుంటూరు వారి కార్యాలయము వందును, లేక అన్ని అయిటములకు సూపరింటెండింగ్ ఇంజనీరు, ముషీరాబాద్, హైదరాబాద్ వారి కార్యాలయం వందును ఆఫీసువేళలందు అభించును.

దరావతు సొమ్ము దాఖలు చేయబడని టెండర్లు తిరస్కరింపబడును. ధరావతు సొమ్ము లేక్కు దూపుమువగాని లేక బ్యాంకు డ్రఫ్టుగాగాని, చీఫ్ అకౌంట్సు ఆఫీసరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాదు, హైదరాబాదు వారిపేరున జమ కట్టవలెను. చెక్కులుఅంగీకరింపబడవు.

హైదరాబాద్ 18-8-64. (సం) ఎస్. గోపాలన్, సూపరింటెండింగ్ యింజినీర్.

—CP/APSRTC-12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పి.డబ్ల్యు.డి. (ప్రాజెక్ట్ వింగ్)

టెండరు నోటీసు - పోచంపాడ్ ప్రాజెక్ట్

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు యొక్క తరహా	ఎర్నెస్టు డబ్బు (డిపాజిట్ రూపేణా)	టెండరు పత్రము వెల (నాన్ రిఫండబుల్)	పని పూర్తి చేయు కాల పరిమితి	అగ్రిమెంటు విధానం	టెండర్లు తీసుకు చివరి సమయము
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	పోచంపాడ్ ప్రాజెక్టు డ్యామ్ సైట్ వద్ద కేంపు బిల్డింగ్స్ కటుట.						
	i) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్ మొదటి అంతస్తు...(పర్మనెంట్)	రు. 67,300/-	రు. 1,683/-	రు. 15-30	6 నెలలు	K 2	7-10-64
	ii) ఆస్పిటల్ బిల్డింగ్ ...	1,37,210/-	3,425/-	15-30	12 నెలలు	K 2	7-10-64
	iii) ప్రాజెక్టు హౌస్ ...	90,000/-	2,250/-	15-30	6 నెలలు	K 2	7-10-64
2.	గోదావరి పైన్ కెనాల్ తవ్వుట						
	i) కెనాల్‌మైల్ 5/0నుండి6/0 ...	12.50 లక్షలు	31,250/-	25-50	24 నెలలు	L.S.	8-10-64
	ii) ,, ,, 6/0నుండి7/0 ...	8.10 లక్షలు	20,250/-	25-50	24 నెలలు	L.S.	8-10-64
	iii) ,, ,, 7/0నుండి7/4 ఫర్లాంగులు ...	3.70 లక్షలు	9,250/-	25-50	24 నెలలు	L.S.	8-10-64
	iv) ,, ,, 7/5నుండి8/0 ...	3.70 లక్షలు	9,250/-	25-50	24 నెలలు	L.S.	8-10-64
	v) ,, ,, 8/0నుండి9/0 ...	6.10 లక్షలు	15,250/-	25-50	24 నెలలు	L.S.	8-10-64
3.	మట్టితో ఎంబాంక్‌మెంట్ చేయుట లెఫ్ట్ ప్లాంక్ గొలను 26నుండి98 ...	26.40 లక్షలు	76,000/-	26-52	24 నెలలు	L.S.	9-10-64
4.	మట్టితో ఎంబాంక్‌మెంట్ చేయుట రైట్‌ప్లాంక్‌గొలుసు385నుండి452...	24.10 లక్షలు	60,000/-	26-52	24 నెలలు	L.S.	9-10-64
5.	బూసపురము పెద్దవాగు రోడ్డునకు బ్లాక్ టాపింగ్ చేయుట-రీచ్-I (బూసపురమునుండి నాగమ్‌పేట్)	85,000/-	2,125/-	16-32	6 నెలలు	K 2	9-10-64
6.	బూసపురము - పెద్దవాగల రోడ్డునకు బ్లాక్ టాపింగ్ చేయుట-రీచ్-II (నాగమ్‌పేట్-పెద్దవాగు)	94,000/-	2,350/-	16-32	6 నెలలు	K 2	9-10-64
7.	పోచంపాడ్ కేంపుర్డ్లకు(రైట్‌ప్లాంక్) బ్లాక్ టాపింగ్ చేయుట.	89,000/-	2,235/-	16-32	6 నెలలు	K 2	9-10-64

1. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీయర్, పి.డబ్ల్యు.డి., గోదావరి వ్యాలి సర్కిల్, కాషెమెమర్, అజంజాహీ రోడ్, కాచిగూడ, హైదరాబాద్(ఆం.ప్ర) గారిచే ఆయాపనులకు ఎదురుచూపబడిన లేదీలలో తీసుకొనబడును. అదేరోజు పగలు 3-30 గం॥ తెరువబడును.
2. టెండరు ప్రతులు సూపరింటెండింగ్ ఇంజనీయర్, పి.డబ్ల్యు.డి., గోదావరి వ్యాలి సర్కిల్ ఆఫీసులో టెండరు ప్రతుల విలువ చెల్లించియైనను లేక మని ఆర్డరు చేసియైనను తేది 21-9-64 నుండి పొందవచ్చును. అట్టి దరఖాస్తులు తేది 19-9-64 వరకు మాత్రమే స్వీకరించబడును.
3. టెండరు ప్రతుల విలువ ఏవిధముగనైనను తిరిగి ఇవ్వబడదు. పోస్టుద్వారా టెండరు ప్రతులు పంపబడినవో అవి కోల్పోవుటలోనైనను నుట్టుటలో ఆలస్యమైనను సూపరింటెండింగ్ ఇంజనీయర్ గోదావరి వ్యాలి సర్కిల్ బాధ్యులు కాజాలరు.
4: ఏ ఒక్క టెండరైనను లేక మొత్తం టెండర్లనైనను ఏ విధమైన కారణములను చూపకయే సూపరింటెండింగ్ ఇంజనీయర్, గోదావరి వ్యాలి సర్కిల్ తిరస్కరించవచ్చును.
5. పైన చూపబడిన 1, 5, 6 మరియు 7 పనుల విషయములో ఎర్నెస్టుచేయబడిన డబ్బునకు 20 రెట్లు పని పూర్తి అగువరకు ఆయా పనులకు చెల్లించు బిల్లులనుండి 2½% డిపాజిట్ తీసుకొనబడును. తర్వాత పనులకు చెల్లించు బిల్లులనుండి 5% మాత్రము డిపాజిట్ తీసుకొనబడును. పైన నుదహరించిన మిగిలిన పనుల విషయములో (2, 3 & 4) 7½% డిపాజిట్ మాత్రము పని పూర్తి అగువరకు తీసుకొనబడును.
6. పైన 4 వ కాలములో చూపబడిన ఎర్నెస్టు డబ్బు "రెవిన్యూ డిపాజిట్స్"కు జమకట్టి ఈ క్రింది ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్లను సంప్రదించవలెను: I. ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, పి.డబ్ల్యు.డి. కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 2, పోచంపాడు ప్రాజెక్ట్ — 1 & 7 పనులకు. II. ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, పి.డబ్ల్యు.డి. కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1, పోచంపాడు ప్రాజెక్ట్ — 2, 5 & 6 పనులకు. III. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. ఇన్వెస్టిగేషన్ డివిజన్, పోచంపాడు ప్రాజెక్ట్ — 3 & 4 పనులకు.

గోదావరి వ్యాలి సర్కిల్, హైదరాబాద్, ఆం.ప్ర. (సం) ఆర్. ఎల్. రాజు, సూపరింటెండింగ్ ఇంజనీయర్, పి.డబ్ల్యు.డి.

చలనచిత్రాల్లో జాతీయ జీవితం ప్రతిబింబించాలి

సినీకళాకారులకు పట్టాభిరామన్ సలహా: 1963లో ఉత్తమచిత్రాలు, నటీనటులకు బహుమతులు

మద్రాస్, సెప్టెంబర్ 1: నేడు చలనచిత్రాలు అన్నీ ఒకేరీతిగా వుంటున్నాయనీ, నూతనత్వము, జాతీయ జీవితమును ప్రతిబింబింపజేయుటకు శ్రద్ధవహించాలని కేంద్ర సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ చలనచిత్ర నిర్మాతలనుకళాకారులనుకోరారు.

నిన్న సాయంత్రం శ్రీ పట్టాభిరామన్ వేపేరీలోని జాలీ హోల్లో చలన చిత్ర అభిమానుల సంఘం ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించి సినీ కళాకారులకు బహుమతులు పంచిపెట్టారు.

"నూతన భావాలను అనుసరించకపోతే జనాదరణను పొందుట కష్టమవుతుంది. స్వీయప్రతిభ బెంగాలీ చిత్రాలలో కనిపిస్తుంది. అందుకు వారిని అభినందించవలసివుంది. దేశంలోని ఇతర నిర్మాతలు కూడా నూతన దృక్పథమును అలవరచుకోవాలి.

చలన చిత్ర నిర్మాణములో మద్రాస్ అగ్రస్థానములో ఉంది. బొంబాయిలో 120 తయారు అయితే ఇక్కడ 148 చిత్రాలు తయారు అయ్యాయి. ఇవిగాక అనేక హిందీ చిత్రాలు, డబ్బింగ్ చిత్రాలు కూడా తయారు అవుతున్నాయి" అని శ్రీ పట్టాభిరామన్ చెప్పారు.

ఈ సంవత్సరాంతము లేదా వచ్చే ఏడాది ప్రారంభములో భారత దేశములో అంతర్జాతీయ చలన చిత్రోత్సవము జరుగనున్నదని, దానిని జయప్రదము చేయుటకు తోడ్పడవలసిందిగా చిత్ర నిర్మాతలకు, కళాకారులకు విజ్ఞప్తి చేశారు.

(ప్రారంభములో ప్రార్థనానంతరము చలన చిత్ర అభిమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. సీతారామన్ మంత్రిగారికి, బహుమతులు పొందనున్న సినిమా కళాకారులకు స్వాగతము చెప్పారు.

తరువాత సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. కన్నయ్య 1963 సంవత్సరానికి ఉత్తమచిత్రాలు, నటీ నటుల ఎన్నిక విధానమును వివరించారు.

"హాంగేరీ చలన చిత్రోత్సవము జరుగనున్నట్లు, దక్షిణాది భాషలో 100 చిత్రాలలో పాల్గొన్న నటీ నటులను గౌరవించదలచినట్లు "నివేదికలో కార్యదర్శి తెలియజేశారు. ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలపై అభిప్రాయం తెలుపుటకు ఉత్తమ కళాకారులను ప్రోత్సహించుటకుగాను 1948 నో ఏర్పడిన ఈ సంఘం ప్రస్తుతము 42 వ్యక్తిగత బహుమతులను, 15 రోలింగ్ ట్రాఫీలను ఇస్తున్నట్లు చెప్పారు.

ఉత్తమము విజయవంతముగావాలని కాంక్షిస్తూ కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, మద్రాస్ సమాచారశాఖమంత్రి శ్రీ జి. భూపరావుగారు, దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి, దక్షిణ భారత ఫిలిం స్టూడియోల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. యల్. శ్రీనివాసన్, కొలంబంపూర్‌లోని భారత ఫిలిం సెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. శివపెరుమాల్ సందేశాలు పంపారు.

అనంతరం కేంద్ర సమాచారశాఖ ఉపమంత్రి తమిళము, తెలుగు, కన్నడము, మళయాళములలో 1963 సంవత్సరానికి ఉత్తమములుగా ఎన్నికైన చిత్ర నిర్మాతలకు, నటీ నటులకు ఇతర కళాకారులకు బహుమతులు పంచిపెట్టారు.

స్వయంగా బహుమతులు స్వీకరించిన కళాకారులలో ప్రఖ్యాత తెలుగు నటులు శ్రీ ఎస్. వి. రంగారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, నటీమణి శ్రీమతి కృష్ణకుమారి, నేపథ్య గాయకుడు శ్రీ పి. బి. శ్రీనివాస్, సంగీత దర్శకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభృతులు ఉన్నారు.

(శ్రీయుతులు ఎ. యల్. శ్రీనివాసన్, శ్రీ పి.ఆర్. గోకులకృష్ణన్, శ్రీమతి ఇందిరా రామదురై, బహుమతి గృహీతలను అభినందించారు.

(శ్రీ జమిని గణేశన్, శ్రీ కె. ఎస్. గోపాలకృష్ణన్ బహుమతి గృహీతల తరపున కృతజ్ఞత తెలిపి ప్రజాభిప్రాయాన్ని గమనించి, ప్రజాభిమానమును ఇతోధికముగా పొందుటకు కృషి చేస్తామని చెప్పారు.

డాక్టర్ ఎస్. పురుషోత్తం వందన సమర్పణ చేశారు.

1963 సంవత్సరానికి బహుమతి పొందిన చిత్రాలు, నటీ నటుల వివరాలు:

ఉత్తమ చలనచిత్రము

తెలుగు:—సర్వస్వశాల (రాజ్యం పిక్చరు) లవకుశ (లలితా శివజ్యోతి ఫిలిమ్సు).

తమిళము : 'నానుం ఒరు పెన్' (మురుగన్ బదర్సు)

కన్నడము : 'సంతన్నతుకారాం' (శ్రీగణేశ్ ప్రసాద్ మూవీస్)

మళయాళం : 'అమ్మయే కనన్' (చిత్ర సాగర్)

ఉత్తమ కథారచయిత

తెలుగు : శ్రీ పినిశెట్టి (ఈడు జోడును శ్రీ ఎస్. వి. రంగారావు రోలింగ్ ట్రాఫీ)

తమిళము : డాక్టర్ త్రివురసుందరి (ఇరువర్ ఉల్లం)

ఉత్తమ దర్శకుడు

తెలుగు : శ్రీ కె. కామేశ్వరరావు 'సర్వస్వశాల' కు (శ్రీ ఎ. నాగేశ్వరరావు రోలింగ్ ట్రాఫీ)

కన్నడము: శ్రీ సుందర్‌రావు నాడకర్ణి ('సంతతుకారాం)

సంగీత దర్శకుడు

తెలుగు : ఘంటసాల వెంకటేశ్వరరావు ('లవకుశ')

తమిళము : శ్రీ కె. వి. మహాదేవన్ (ఇరువర్ ఉల్లం)

కన్నడము : శ్రీ విజయభాస్కర్ (సంతతుకారాం)

ఉత్తమ నటుడు

తెలుగు : శ్రీ యస్. టి. రామారావు (సర్వస్వశాలలో—ప్రసాద్ ఆర్టు పిక్చర్సు రోలింగ్ ట్రాఫీ)

తమిళము : శ్రీ జమినీ ఆర్. గణేశన్ (కర్బగం—భింపింగ్ రోలింగ్ ట్రాఫీ)

కన్నడము : శ్రీ రాజకుమార్ (సంతతుకారాం)

మళయాళం : శ్రీ ప్రేంనజీర్ (చిలంపాడి)

1963 సంవత్సరములో ఉత్తమ నటుడు: శ్రీ ఎస్. వి. రంగారావు.

ఉత్తమ నటీమణి

తెలుగు: శ్రీమతి కృష్ణకుమారి(పునర్జన్మ—జె. వి. రాంమోహనరావు రోలింగ్ ట్రాఫీ.)

తమిళము : శ్రీమతి ఆర్. విజయకుమారి (నానుం ఒరుపెన్)

కన్నడము : శ్రీమతి యం. లీలావతి (సంతతుకారాం)

మళయాళం : కుమారి రాగిణి (కలయుం కమినియా)

ఉత్తమ సహాయనటుడు

తెలుగు : శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు (ఈడు-జోడు)

తమిళము : శ్రీ టి. ఎస్. ముత్తయ్య (ఇదయతిల్ నీ)

కన్నడము : శ్రీ టి. ఎస్. అశ్వత్ (నందదీప)

మళయాళం : శ్రీ తిక్కురుసి (స్నేహపూర్వం)

ఉత్తమ సహాయ నటీమణి

తెలుగు : శ్రీమతి సూర్యకాంతం (పునర్జన్మ)

తమిళము : పొకార్ జానకి (పార్ మగళే పార్)

ఉత్తమ హాస్యనటుడు

తెలుగు : శ్రీ రేలంగి వెంకట్రామయ్య (చదువుకున్న అమ్మాయిలు)

తమిళము : శ్రీ తమైయ్ నగేశ్ (ఏళై పంగాలన్)

కన్నడము : శ్రీ బాలకృష్ణ (ఆనందబాన్ధ)

మళయాళము : శ్రీ అదూర్‌బసి (అమ్మ

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ సన్నాహాలు

సోవియట్ ఆహ్వానానికి పెకింగ్ తిరస్కృతి

పారిస్, ఆగస్టు 30 : ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ ఏర్పాటుకు తగు ప్రాతిపదిక రూపొందించే నిమిత్తం, ప్రాథమిక సమావేశానికి హాజరు కావలసిందని కోరుతూ, 26 కమ్యూనిస్టుపార్టీలకు సోవియట్ యూనియన్ పంపిన ఆహ్వానాన్ని చైనా నేడు తిరస్కరించినట్లు ఇక్కడకు అందిన నవచైనా వార్తాసంస్థ ప్రకటన తెల్పుతోంది.

సోవియట్ ఆహ్వానం "అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో బాహాటమైన నీతిక రావాలని ఉత్తర్వులిస్తోందని" చైనా పేర్కొన్నట్లుకూడా ఈ ప్రకటన తెలియజేసింది.

ఆహ్వానాన్ని అందజేస్తూ సోవియట్ యూనియన్ జూలై 30వ తేదీన వ్రాసిన లేఖ "అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు చేసే విషయమై సమాలోచనలు జరిగే అవకాశాన్ని పూర్తిగా నిరోధించింది"వి చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం భావించినట్లు ఈ వార్తాసంస్థ ఉటంకించింది.

"అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో నీతిక లేచేందుకు" సోవియట్ యూనియన్ ఏర్పాటుచేసే ఏ సమావేశంలోనూ పెకింగ్ పాల్గొనదని చైనీయుల లేఖ ఇండిరెక్టుగా చెప్పినట్లేనని.

"తగు సన్నాహాలు జరిగినమీదట మార్క్సిజం— లెనినిజం ప్రాతిపదిక సోదరపక్షాల సమైక్యతకోసం అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు కావాలన్న" తమ వాదాన్ని విడిచి పుచ్చేదిలేదని చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి తెల్పిందని ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

యు కనన్)

ఉత్తమ బాలనటి

తమిళము : చి. సకీల (కర్బగం(

ఉత్తమ ఫొటోగ్రాఫీ

తమిళము : శ్రీ విన్సెంట్ (నెంజం మరప్పదిల్లై(

తెలుగు : శ్రీ సెల్వరాజ్ (పునర్జన్మ)

ఉత్తమ సౌండ్ ఇంజినీరు

తమిళం : శ్రీ టి. ఎస్.రంగస్వామి(నెంజం మరప్పదిల్లయి)

కొత్త నటీనటులు

తమిళము : కుమారి కె. ఆర్. విజయ (కర్బగం), శ్రీ ఎ. వి. యం. రాజన్ (నెంజం మరప్పదిల్లయి)

నేపథ్య గాయనీ గాయకులు

తెలుగు : శ్రీ పి. బి. శ్రీనివాస్, శ్రీమతి పి. సుశీల.

తమిళము : శ్రీటి. ఎమ్. సౌందరరాజన్, శ్రీమతి పి. సుశీల.

ఉత్తమ థియేటర్ : 'శాంతి'

మద్రాసు వార్తలు

ఉప్పుడుబియ్యం కొరత:

మద్రాస్, ఆగస్టు 31 : నగరములో ప్రస్తుతము ఉప్పుడుబియ్యం ముతకరకాలు కొరతగా వున్నాయి. ఈ బియ్యాన్ని మధ్యరకము, పేద వర్గాలకు చెందినవారు వాడుతూవుంటారు. రెండురోజులక్రితము మద్రాస్ కలెక్టరుటోకు వర్తకులను సమావేశపరచి తంజావూరు, చిదంబరం, నంగవల్లి నుండి లారీలద్వారా ఉప్పుడుబియ్యం తెప్పించుటకు ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. ఆంధ్రనుంచి ముతకబియ్యం మద్రాసుకు బియ్యము రావడము పూర్తిగా నిలిచిపోయినట్లు తెలుస్తున్నది. ఇందుకు అనేక కారణాలను చెప్తున్నారు. వెల్లూరునుండి మొలకలూరుకు బియ్యం రాక తగ్గినట్లు కనిపించింది. 15 రోజులకు సరిపడే బియ్యం నిల్వవున్నాయి. ఇంకా రైల్వేద్వారా సక్రమంగా వస్తున్నాయి. ఎగుమతికి రీతైనరకాలు ఎక్కువగా నిల్వవున్నట్లు ఎత్తుమగోదావరి జిల్లా మిల్లుయజమానుల సంఘం అధ్యక్షులినుండి వర్తమానమందింది. నిల్వవున్న బియ్యం మద్రాస్‌కు ఎంతవరకు పనికివస్తాయో స్థానికటోకువర్తకులు నిర్ధారణ చేస్తున్నారు.

ధాన్యానికి గరిష్ఠ ధరలు

మద్రాస్, ఆగస్టు 31 : ధాన్యానికి గరిష్ఠ ధరల నిర్ణయంలో అలస్యము జరగదనీ, బియ్యానికి నిర్ణయించిన ధరలు పెద్దపంటల మహసూలు అయ్యేవరకు అమల్లోవుంటాయని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఉపసీ సమావేశమునకు కూనూరు వెడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇవాళ ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు.

రెండుమూడురోజులలో తెంగుళూరులో దక్షిణాదిరాష్ట్రాల ఉద్యోగులు సమావేశమవుతున్నారని, తరువాత వెంటనే కేంద్రం ధాన్యానికి ధరలు నిర్ణయించి వెల్లడించగలరని కేంద్ర ఆహారమంత్రి తెలిసారు.

వెల్లాళ్లలో మద్రాస్‌కు గోధుమ కోటాను 75% హెచ్చించనున్నట్లు, ఆ తరువాత కొలదివారాల్లో కోత పూర్తిగా తొలగించబడుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. లేకపోతే ఇతర కొరతప్రాంతాలకు ఉద్దేశించిన 10 వేల టన్నుల బియ్యం తాయిలాండ్‌నుండి సెప్టెంబరుకు చేరనున్నట్లు తెలియజేశారు.

శంకరాలయంలో కృష్ణ జయంతి

మద్రాస్, సెప్టెంబర్ 1: క్రిందటి ఆదివారంనాడు మద్రాసు మైలాపూర్‌లోని శంకరాలయంలో శ్రీకృష్ణజయంతి పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యాశంకర భారతి స్వామివారి ఆధ్వర్యములో జరిగినది. శ్రీ గోపాలశర్మ "పారివంశము" గురించి, పుష్పగిరి శంకరాచార్య భగవద్గీత ప్రాశస్త్యము గురించి ప్రవచించినారు. చిట్టిబాబు విభాగానంకూడా జరిగింది. శారదా చంద్రమౌళీశ్వరునికి సత్యేకపూజలు నిర్వహించబడినవి.

బర్మా కాందిశీకులకు డబ్బు వార్త

తమంతకు తామే పునరావాసం కల్పించుకునే బర్మా కాందిశీకులకు రు. 7 వేల మొత్తం ఇవ్వబడుతుందని కొన్ని వార్తా పత్రికలలో వెలువడిన వార్తలను మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. చెట్టూరు నేడు ఖండించారు.

గోధుమల నిల్వ దారులపై దాడులు

మద్రాసు, ఆగస్టు 31 : ప్రభుత్వము తగినంతగా గోధుమల నిల్వలను విడుదల చేసినప్పటికీ, గోధుమలు అంగళ్లలో దొరకడం లేదనీ ఫిర్యాదు లొచ్చాయనీ, దానివేయుబడిన గోధుమ నిల్వను బయటికి లాగే నిమిత్తము ఆకస్మిక దాడులు జరుపబడుతాయనీ ఆహార శాఖాధికారి నే ట్కొడ పత్రికా విలేకరులకు చెప్పారు.

బియ్యం నిల్వల వెల్లడి

మద్రాస్, ఆగస్టు 31 : మద్రాస్ నగరంలో 100 క్వింటాల్లుకు మించి బియ్యం నిల్వవున్న 76 మంది వర్తకులు తమవద్ద వున్న నిల్వలను వెల్లడించారు. వీరివద్ద 27 వేల క్వింటాల్లుకుపైగా నిల్వ వుంది.

భానుముక్కుల గ్రామంలో కలరా

ఆత్మకూరు, సెప్టెంబరు 1 : ఇక్కడికి 3 మైళ్లలోని భానుముక్కల గ్రామంలో కలరా సోకి ముగ్గురు చనిపోయారని, మరో ఇద్దరి పరిస్థితి ప్రమాదంగా వున్నదని తెలుస్తున్నది.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 1 : శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	72/78
2. వాస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	62/63
4. వరుసు	125/130
5. కందులు:	90/95
6. ఎర్రకందులు (చిన్నవి)	88/92
7. పెసలు:	73/76.00
8. మినుములు	58/61
9. లంకలు	
10. శనగలు	82/85
11. ఉలవలు	44/45
12. తెల్లనువ్వు	78/90
13. మిర్చి	140/170
14. చింతపండు	70/103
15. ఉల్లిగడ్డ	22/27.00
16. గోధుమలు	110/120
17. ఎర్రగోధుమలు	90/96
18. మక్క గోధుమలు	90/92
19. కుసుమలు	71/72
20. నువ్వులు	170/190
21. ఇలాతి వలుకు: చిన్నది	105/116
22. ఇలాతి వన్పు: పెద్దది	135/138
23. ఆముదాలు	70/81.00
24. పత్తి గింజలు	41/46.00
25. మంచినూనె	27/27.25
26. పెద్ద కందివన్పు	127/130
27. చిన్న కందివన్పు	117/122
28. మినపవన్పు	78/80
29. పెసరవన్పు	110/112
30. శనగవన్పు:	95/100
31. సీరిశనగవన్పు	115.00
32. లంక నువ్వు	
33. ధనియాలు	210/220
34. ఇలాతికాయ.	65.00

వెండి మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 1 : సమ:దాల రావుపులుగాం వంద్రయ్య వెండి లంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 42080

1. వెండి 1 కిలోగ్రాము రు. 253—00
2. వెండి 10 గ్రాములు రు. 2—60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబరు 1 :

వెండి కిలోగ్రాం	రు. 263.00
వెండి చిల్లరధర (10 గ్రాములు	రు. 2.66

వేరుశెనగ నూనె

మద్రాస గడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు: రేటు	రు. 245.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా)	రు. 35.25

అముదం

(100 కిలో గ్రాం తిరువత్తూరు	రు. 180.00

వేగుశెనగ కాయలు

80 కిలోగ్రాం

బోల్డు సుపీరియర్ కోడి వట్టాలి	రు. 107.00టు109
కొబ్బరినూనె (16.5 కిలోగ్రాం	
క్రిల్డ్ యం. యస్.	రు. 48.50
ఆరోపే	రు. 47.75
రాజా	రు. 47.75

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 31 : అక్టోబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.90
ముగింపు ధర	31.90

నూతన అక్షరాస్యుల పుస్తకపోటీ ఫలితాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: కడువు నేర్చుకుంటున్న వయోజనులకొరకు రచింపబడే పుస్తకాల తాలూకు నవల బహుమతుల పోటీ ఫలితాలను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ప్రకటించింది. 40 పుస్తకాలు, ప్రాంతీయ భాషల రచయితలకు అలా రు. 500 బహూకరించబడినవి.

అందరికన్నా ఎక్కువ బహుమతులు హిందీ రచయితలకు వచ్చాయి. వారు 11 బహుమతులను సంపాదించారు. తర్వాత బెంగాలీ

కాశ్మీర్, తూర్పు పాక్ సరిహద్దులలో సంఘర్షణల నివారణ

పెద్దమనిషి తరహా ఒప్పందంపై చర్చకు పాక్ సంసిద్ధత : అణ్వస్త్రాలపై ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖ పొడవునా, భారత్ పాకిస్తాన్ తూర్పు సరిహద్దులలోను సంఘర్షణలు నివారించేందుకు పెద్దమనిషి ఒడంబడిక చేసుకోవాలనే భారత్ ప్రతిపాదనపై చర్చించేందుకు పాకిస్తాన్ తన సమ్మతిని తెలియజేసినట్లు, తెలుస్తున్నది

మొట్టమొదట భారత్ గత భద్రతలో ఆ ప్రతిపాదన చేసింది. కొద్దిరోజుల క్రితం భద్రతామండలికి వ్రాసినలేఖలో తిరిగి సూచించింది:

పాకిస్తాన్ హైకమిషనర్ భారతప్రభుత్వంలో కామన్‌వెల్త్‌శాఖ కార్యదర్శి శ్రీ పి. పి. ఝాను కలుసుకొన్నప్పుడు భారత్ సూచనపై చర్చకు పాకిస్తాన్ సమ్మతిస్తున్నదని చెప్పినట్లు తెలుస్తున్నది.

సరిహద్దు సంఘర్షణం నివారణకు తగు ఏర్పాట్లు చెయ్యడంపై స్థానిక సేనానులు తర్కించవచ్చునని తెలుస్తున్నది.

భారత్‌లో అణ్వస్త్ర నిర్మాణ సన్నాహం

పాక్ సూచన ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 31: భారత్‌లో అణ్వస్త్ర నిర్మాణానికై సన్నాహాలు జరుగుతున్నట్లు పాకిస్తాన్ చేసిన సూచన అభూతకల్పన అని విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ఖండించారు.

భారత్ ఈరోజైనా విడాదికి రెండు మూడు అణ్వస్త్రాలు ఉత్పత్తిచెయ్యగల స్థితిలో వున్నదని, ఏటాకనీసం 50 బాంబులు తయారు చేసేందుకు రూపన్య పథకాలు తయారౌతున్నవని ప్రభుత్వాధ్యక్షులకు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ గతవారం ప్రకటించింది.

అణుశక్తిని విశ్వ కళ్యాణానికి వినియోగించడం, ఉన్న అణ్వస్త్రాలను ధ్వంసం చెయ్యడం నాటికి నేటికి భారత్ లక్ష్యమని భారత ప్రతినిధి పక్కాణించారు. అసియాలో అణ్వస్త్ర ప్రమాదం ఏమైనా ఉన్నదీ అంటే అది పాకిస్తాన్ కొత్త మిత్రరాజ్యం మాస్కో బీజింగ్‌కు పంతకం చెయ్యనిరాజ్యం చైనా మధ్యేనని కూడా ఆయన అన్నారు.

పాక్ సైనికుల దుశ్చర్యలు

శ్రీనగర్, ఆగస్టు 31: ఆగస్టు 29 వ తేదీ సాయంకాలం నుంచి ఆగస్టు 30 వ తేదీ సాయంకాలం వరకు టిత్వాల్‌కు నైరుతి దిశగా కంచాబుగు భారత కాపలా కేంద్రాలపై పాక్ సైనికులు అడపాదడపా కాల్పులు జరుపుతూ వచ్చారని వేడిక్కడకు అధికార రీత్యా వర్తమానం అందినది.

భారత సైనికులు ఎదురుకాల్పులుజరిపారు. మనవైపు ఎట్టి నష్టం సంభవించలేదు.

28 వ తేదీన కూడా దుర్రాక్రమణ జరిగింది. పాక్ సైనికులు ఉరీకి నైరుతి దిశగా దాదాపు వెయ్యిగజాలు భారత్‌లోనికి చొచ్చుకొనివచ్చి పొలాలో పనిచేస్తున్న కొందరు గ్రామస్థులపై చిత్తం వచ్చినట్లు కాల్పులు జరిపారు. ఒక గ్రామస్థుడు మరణించినట్లు తెలుస్తున్నది. వెంటనే భారత గస్తీదళమొకటి అచ్చటకు వెళ్ళింది. వారిపై కూడా కాల్పులు సాగించారు. అయినా మనవారు ముందుకు రావడం చూచి పాకిస్తానీలు పిక్కబలం చూపారు.

ఆ ప్రాంతంలో సోదాలు చెయ్యగా కొన్ని భారీ తూటాలు దొరికినవి. వాటిపై పాకిస్తానీ గుర్తులున్నాయి. ఐక్యరాజ్యసమితి పరిశీలకుడు అవి చూపబడినవి.

జమ్ముకు 75 మైళ్ళ దూరంలో కల పుంఛ్ సెక్టరులో భారత్ సైనికులపై గత అదివారంనాడు కాల్పులు జరిపిన పాకిస్తానీ సైనికులు పక్షాన్నమైనవి పరిశీలకుని దూత గారి పిక్నిక్ దూపేట్లు జమ్మూనుంచి వార్త అందింది.

ఐదుగురు పాకిస్తానీ సైనికుల వధ

జమ్ము, ఆగస్టు 31 : వాయు విభాగం లోను, ఝూంగర్‌లోను పాక్, భారత్ సైనికుల మధ్య జరిగిన రెండు సంఘర్షణలలో ఒక భారత సైనికుడు వీరమరణం పొందినట్లు, ఐదుగురు పాకిస్తాన్ సైనికులు, ఒక పాకిస్తానీ దురాక్రమణపరుడు వధింపబడినట్లు తెలియవచ్చింది.

నౌషారాకు వాయవ్యంగా 12 మైళ్ళ దూరంలో కల భారత ప్రాంతంలోనికి శనివారం ఉదయం 15 పాక్ సాయుధ దురాక్రమణ పరులు, సాయుధులైన పలుగురు రజాకార్లు చొచ్చుకొని వచ్చారు. భారత గస్తీదళం కాల్పులు జరపగా ఒక పాకిస్తానీ మరణించారు.

అదివారం ఉదయం ఝూంగర్‌వద్ద భారత కావలా కేంద్రాలపై పాకిస్తానీలు ఆకారణంగా కాల్పులు జరిపారు. భారత సైనికులు ఏదురు కాల్పులు జరిపారు. ఒక భారత యోధుడు మరణించారు. ఐదుగురు పాకిస్తానీలు మరణించినట్లు తెలుస్తున్నది.

పోరు విరమణరేఖను పాకిస్తాన్ అతిక్రమించడంపై ఏమితి పరిశీలనకు ఫిర్యాదు చేశారు.

దయాంగ్ వంతెన ధ్వంసం

నాగ విద్రోహుల అకృత్యాలు

కొహిమా, ఆగస్టు 31 : మోకాక్‌చంగ్ — వోఖాలమధ్య ఉన్నదయాంగ్ ఉయ్యాలవంతెనను గతరాత్రి నాగ విద్రోహులు ప్రేల్చివేశారని 200 అడుగుల పొడవున్న ఈ వంతెన పూర్తిగా ధ్వంసమై పోయిందని ఈ ఉదయం ఇక్కడ అధికారరీత్యా తెలిసింది.

భారత సైనికి ఇంజినీర్లు 1962 లో ఈవంతెన నిర్మించారు. నాగరాష్ట్రం మధ్య ప్రాంతంలో మోకాక్‌చంగ్ — వోఖారోడ్డుపై నిర్మించిన ముఖ్యమైన పెద్దవంతెనలో ఇది ఒకటి.

జోర్హాట్‌నుంచి (అస్సాం) అందిన వర్తమానంప్రకారం నాగవిద్రోహులు నాగరాష్ట్రం సరిహద్దు నానుకొని అస్సాంకు చెందిన గోలాఘాట్ సబ్ డివిజన్‌లో ఒక గ్రామంపై శుక్రవారంనాడు దాడిచేసి అనేక ఇళ్ళు తగులబెట్టారని మూడు దుకాణాలలో 50 వేల కిమ్మతుగలసరుకు దోచుకుపోయారని తెలిసింది.

పాండిచ్చేరి కాంగ్రెసు పార్టీ నాయకుడు

శ్రీ వెంకటసుబ్బారెడ్డి ఎన్నిక

మద్రాసు, ఆగస్టు 31 : నేటి ఉదయం పాండిచ్చేరిలో జరిగిన పాండిచ్చేరి శాసనసభ కాంగ్రెసు సభ్యుల సమావేశంలో పార్టీ నాయకుడుగా శ్రీ వెంకటసుబ్బారెడ్డి ఎన్నికైనట్లు తెలిసింది. ఈ సమావేశానికి మద్రాసు మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ అధ్యక్షత వహించారు. పార్టీ నాయకుని ఎన్నికను నిర్వహించేందుకు శ్రీ వెంకట్రామన్‌ను కాంగ్రెస్ అధిష్ఠానవర్గంవారు నియమించారు.

ప్లాస్టిక్ గిడ్డంగులు

భారత్‌లో నిర్మితికి ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 30: ప్లాస్టిక్ గిడ్డంగులను భారత దేశంలో అయారు చేయాలన్న ఆలోచనలు ఉరుగుతున్నాయి.

ఈ రకం గిడ్డంగిని ఒక దానిని ఇటీవల ఢిల్లీలో నెలకొల్పారు. దానిని చూచి పారిశ్రామిక వేత్తలు అటువంటి గిడ్డంగులను దేశంలో నే తయారు చేయడానికి ఉవ్విళ్ళూరుతున్నారు.

ఇటువంటి గిడ్డంగులవల్ల చాలా లాభం ఉంది. ఇని ఇతరమైన గిడ్డంగులకన్నా చౌకగా తయారవుతాయి. ఎక్కడ పడితే అక్కడే వాటిని వేసుకోవచ్చు. రైతులకు ఇవి బాగా ఉపయోగపడతాయి.

ఒరిస్సా మ్యూజియంలో 'విలువైన' రాళ్లుమాయం

(స్వకీయ విలేకరి)

భువనేశ్వర్, ఆగస్టు 29 : సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఏని చేస్తున్న తీరుపై 1964 సంవత్సరపు ఒరిస్సా ఆడిట్ రిపోర్టులో ఆసక్తికరమైన వ్యాఖ్యానం చేయబడినది.

మొన్న విడుదల చేయబడిన ఆ నివేదికలో ఇలా ఉంది : "1953 లో ఒక వ్యక్తి (పేరు యిచ్చలేదు) 546 ఖనిజపు రాళ్లను— వివిధ రకాల స్థానంలో వివిధ రంగులలో వేరు వేరు తూకాలున్నవాటిని— స్టేట్ మ్యూజియంకు విరాళంగా యిచ్చారు. ఖనిజపు రాళ్ల వివరాలన్నిటినీ మ్యూజియం రిజిస్టర్‌లో విరాళంగా యిచ్చిన వ్యక్తి వ్రాశారు. వాటిని వజ్రాలు, ముత్యాలు, కెంపులుగా ఆయన వ్రాశారు. మ్యూజియం అధికారులు వాటిని రాష్ట్ర భూగర్భశాఖవారితో పరీక్ష చేయించలేదు. రిజిస్టరులో "విలువైనవి" అని వ్రాస్తూ, వాటి విలువ తెలియదని వ్రాశారు. ఆ ఖనిజపు రాళ్లలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి బహుమతిగా యివ్వబడినవి. అయినప్పటికీ ఆ బహుమతులు కేంద్ర ప్రభుత్వానికి పంపబడలేదు.

1958 లో తనికీ బృందమువారు మొట్టమొదటిసారిగా ఖనిజపు రాళ్ల పరిశీలనకున్నప్పుడు రిజిస్టర్ పుస్తకంలో పేర్కొనబడిన స్థానాలు, తూకాలు, రంగులలో పరిపోలని సాధారణపు రాళ్లను మ్యూజియం అధికారులు తనికీబృందంవారిముందుంచారు. ఈ రాళ్లను 1960 అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూగర్భ శాస్త్రజ్ఞుడు పరీక్షించారు. అనగా విరాళంగా అంగీకరించబడిన దరిమిలా 7 ఏండ్లకు పరీక్షించడం జరిగిందన్నమాట. ఆ రాళ్లు విలువైనవికావనీ, వజ్రాల జాతికి చెందినవి కావనీ భూగర్భ శాస్త్రజ్ఞుడు తన నివేదికలో తెల్పారు.

ఖనిజపు రాళ్లు పోయిన కేసు 1959 జూలైలో విశేషాధికార డిపార్టుమెంటువారు దర్యాప్తుకు తీసుకున్నారు. 1962 నవంబరులో అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు కేసును బదిలీ చేశారు. ట్రిబ్యునల్ నిర్ణయము తెలిసిన తరువాత డిపార్టుమెంటల్ చర్య తీసుకోబడునని సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టరు 1964 ఫిబ్రవరిలో తెలియజేశారు."

రైతుల ఉత్పత్తిలో లక్ష్యం అధిగమింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: చైనా దాడిచేసిన సమయంలో భారత సైన్యానికి కొరవడిన సెమి-ఆటోమేటిక్ రైఫిళ్ల ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిందని తెలుస్తున్నది.

దక్షిణ భారత్‌లో ఆటోమేటిక్ రైఫిళ్ళ ఉత్పత్తికి మరో ఫ్యాక్టరీ నెలకొల్పబడుతున్నది. ఇందునిమిత్తం మద్రాసు ప్రభుత్వం 200 ఎకరాల భూమిని ఇచ్చింది.

భారత్ నెలకొల్పనున్న అదనపు ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలలో దక్షిణ భారత్‌లోని రైఫిల్ ఫ్యాక్టరీతోపాటు మొత్తం నాల్గింటి పని ప్రారంభమైంది. రెండు ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలకు అమెరికా ప్రభుత్వం యంత్రసామగ్రిని సరఫరా చేస్తున్నది. వీటిలో ఒక దాని నిర్మాణం చాలా వరకు పూర్తి అయినది. ఈ శీతకాలంలో అది ఉత్పత్తిని ప్రారంభించగలదనుకుంటున్నారు.

పరీక్షలు వస్తున్నాయి : పుస్తకాలుమాత్రం లేవు !

హైదరాబాదు, ఆగస్టు 31 : పాటశాలల్లో క్వార్టర్లీ పరీక్షలు చాలా దగ్గరలో కొచ్చేశాయి. అయినా ఇంతవరకు ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పుస్తకాలు అందనేలేదని తెలిసింది. మూడు, నాలుగు, ఐదు, తరగతుల ఇంగ్లీషు పుస్తకాలు, మూడు, ఆరు తరగతుల హిందీ పుస్తకాలు, ఆరవ తరగతి జాగ్రఫీ పుస్తకం లభించలేదు. విద్యాశాఖకు అయా పాటశాలలు ఫిర్యాదు చేశాయి.

ఎరువుల పడవలు బందరులో జప్తు

బందరు, ఆగస్టు 28 : బందరులేవుకు వచ్చిన ఒక విదేశ స్టీమరునుంచి ఎరువుల బస్తాలను వార్పుకు తెస్తున్న రెండు పడవలను కస్టమ్సు అధికారులు జప్తు చేశారు. ఇది దొంగ రవాణా అని భావిస్తున్నారు. కస్టమ్సు కలక్టరు శ్రీసుందరరావుగారి ఆధ్వర్యంలో మరుగ్గా దర్యాప్తు జరుగుతూ వుంది.



హాకర్ సిడెలీ డైనమిక్స్ కంపెనీవారి హాట్ ఫీల్డ్ ఫ్యాక్టరీలో చీఫ్ డెవలప్‌మెంటు ఇంజనీరుగా ఉన్న శ్రీ డి. బాలవర్తి (పడమటివైపు ఉన్నవారు) ఇంజనీరు శ్రీ జి. ఈ. లెగ్గర్‌డైన్‌తో ఆగస్టు 26 తేదీన హాట్‌ఫీల్డ్ (ఇంగ్లండ్)లో 104 అడుగుల ఎత్తు మొదటి యూరోపా రాకెట్ (వెనుకభాగంలో కనబడుతున్న పనుపు) ప్రయోగానికు పారంభించటానికి ముందు వివరాలను చర్చిస్తున్న చిత్రం. ఈ రాకెట్ ఏ దశలోనూ వేలను విడిపెట్టి వెళ్ళదు. (యు. పి, ఐ.)

రాజధాని వార్తలు

భద్రాద్రి ఆలయాల పునర్నిర్మాణం

ప్రభుత్వానికి విద్వత్ పరిషత్ అభినందన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 30: శ్రీ భద్రాద్రి రామాలయ పునర్నిర్మాణం విషయంలో ఆంధ్రదేశ విద్వత్‌పరిషత్, సనాతన ధర్మసభ సమావేశమందు శ్రీ కాశీ పీఠాధీశ్వర జగద్గురు రామానుజాచార్యస్వామి వారి అధ్యక్షతను రామానుజాచార్యస్వామి వారి ఆధ్యక్షతను ప్రమాణముల పైననే నిర్మాణం జరుగునని చేసిన తీర్మానం, అదే విధంగా సూచించి కామకోటి పీఠాధిపతులు ఇచ్చిన ఆదేశమును శిరసావహించి ఆంధ్ర ప్రభుత్వం చేసిన సముచిత నిర్ణయమునకు మంత్రి మండలిని ముఖ్యంగా ముఖ్యమంత్రిని దేవాదాయధర్మాదాయ శాఖామాత్యులను ఆంధ్ర ప్రదేశ్ విద్వత్‌పరిషత్తు వారు అభినందిస్తున్నారు" అనే తీర్మానమును హర్షధ్వానాల మధ్య జగద్గురు శ్రీ కాశీపీఠాధీశ్వర రామానుజాచార్యస్వామివారి అధ్యక్ష తన సనాతన ధర్మ సభలో జరిగిన సమావేశంలో ఆమోదించారు.

ప్రస్తుతం ఉన్న భద్రాద్రి దేవాలయాం పునరుద్ధరణ సంఘంలో ఈ విద్వత్ సభకు విశ్వాసం లేనందున ఇందులో ఆంధ్రదేశ విద్వత్ పరిషత్తు సూచించు అగమశాస్త్రకోవిదులయిన ఇద్దరు పండితులను పర్యవేక్షకులుగా నియమించి పునర్నిర్మాణ కార్యక్రమం కొనసాగించవలసిందిగా కూడా సభవారు తీర్మానించారు.

సానికాభివృద్ధి కార్యక్రమాలు

కేంద్రంచేరు 32 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 31 : ఆంధ్ర ప్రదేశ్‌లో స్థానికాభివృద్ధి కార్యక్రమాల నిమిత్తము భారతప్రభుత్వము 1964-65 సంవత్సరానికి రు 32 లక్షలు కేటాయించారు. ఇందులో కర్నూలు జిల్లా వాటా రు 2,20,500 ల వరకు వుంది.

రోజుకు ఒక కిలో సన్నబియ్యం

చౌక దుకాణాలకు కలెక్టరు వుత్తర్వు

హైదరాబాద్, ఆగస్టు 31 : గత గణన క్రిందకు రాకుండావున్న రు 100 లు అంతకు లోపు జీతముగలవారికి రోజుకు ఒక కిలో సన్నబియ్య సరఫరా చేయవలసిందిగా చౌకధర దుకాణాలకు వుత్తర్వు ఇచ్చినట్లు కలెక్టరు పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

పరువునష్టం దావానుండి సంపాదకుని విముక్తి

హైదరాబాద్, ఆగస్టు 31 : ఇంగ్లీషు వారపత్రిక సంపాదకుడు శ్రీ వి. రమణారావును వైజాం ఆర్థిక సలహాదారుడు శ్రీ సి. బి. తారాపోర్వాలా వేసిన పరువునష్టం దావా నుండి వేడు 6 వ సగర మాజస్ట్రేటు శ్రీ వి. రామనారాయణరెడ్డి విముక్తిచేశారు. శ్రీ రమణారావు క్షమార్పణ చెప్పుకున్నందున శ్రీ తారాపోర్వాలా దావాను ఉపసంహరించుకొనుటకు తమకు ఆక్షేపణలేదని న్యాయస్థానములో తెలిపిన ఫలితముగా ఈ విముక్తి జరిగింది.

జర్నలిస్టులతో కొత్త డైరెక్టరు చర్చ

హైదరాబాద్, ఆగస్టు 27: ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు శ్రీ బి. పి. ఎల్. విఠల్‌చార్జీ తీసుకునే వరకు సమాచార డైరెక్టరుగా ఈ నెల 22 న పదవీ స్వీకారం చేసిన పాధారణ పరిపాలనా శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ టి. రామచంద్రారావు నేటి సాయంత్రం వారి కార్యాలయంలో జర్నలిస్టులను కలుసుకొని వారు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలను చర్చించారు. జర్నలిస్టుల అవసరాలను తెలుసుకున్నారు. పత్రికా ప్రకటనలను ఇంగ్లీషుతో పాటు తెలుగు, ఉర్దు తర్జుమాలను కూడా అందజేయాలనే సూచనను శ్రీరామచంద్రరావు అంగీకరించారు.

నిల్వల సరఫరాపై ప్రభుత్వం వైఫల్యం

ఆహారక్లిష్టస్థితికి ప్రధాన కారణం : డా॥ అగర్వాల్ నిశిత విమర్శ

అల్లాహాబాదు, ఆగస్టు 31 : గిడ్డంగులలో వున్న ధాన్యాన్ని బజారులకు సరఫరా చేయడంలోను, తక్కువ ఆదాయపు వర్గాలవారికి ఆహారధాన్యాలు అందుబాటు అయ్యేట్లు చేయడంలోను ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలం కావడంవల్లనే దేశం ఆహార క్లిష్టస్థితి ఏర్పడిందని డా॥ వి. ఎన్. అగర్వాల్ అన్నారు.

డా॥ అగర్వాల్ బిహార్ — యు. పి, వ్యవసాయ ఆర్థిక పరిశోధనా కేంద్రం డైరెక్టరు ప్రణళికా సంఘం వారి కార్యక్రమంలో సభ్యులు. ఆహార సమస్యపై జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ డా. అగర్వాల్ ఇంకా ఇట్లా అన్నారు: "ఆహార విషయంకంగా ఎప్పుడు క్లిష్ట పరిస్థితి ఏర్పడినా, సరఫరాకు మార్కెట్టుకు ఉరికించాలి. అప్పుడు మార్కెట్టుకు, వినియోగదార్లకుగూడా ఉపయోగం వుంటుంది. కాని భవ్యుడు ఇదిపూర్తిగా విఫలమైంది అంటే, 'ఆదరవునిల్వల' పద్ధతి పూర్తిగా విఫలమైందనే అర్థం."

కోయంబత్తూరులో పౌరసన్మానంలో మాట్లాడుతూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అధికాహారోత్పత్తికి కొన్ని సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు తమ తమ దొడ్లలో కూరగాయలు పండించుకోవాలని. అనంతరమైన ఇందుకు తగు సహాయాన్ని చేకూర్చడన్నిగూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు.

దేశంలో ఆహారసమస్యా పరిష్కారానికి అధికోత్పత్తి ఒక్కటే మార్గంఅని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రావ్దా విమర్శ

ఇది ఇట్లా వుండగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా భారత ఆహార సమస్యా వ్యవహారాన్నిగూర్చి ఒక విమర్శ ప్రకటించింది. భారతప్రభుత్వం ఆహార ధాన్యపు వ్యాపారాన్ని తనవశం చేసుకుంటానని పదే పదే చెప్పడమేగాని, దేశంలోని గుత్త వ్యాపారస్తులు పట్టా వ్యాపారుల నత్తిడికి లొంగి ఏమీ చేయలేకపోతున్నదని ప్రావ్దా విమర్శ పేర్కొంటున్నది.

ఈ సందర్భంలో ఈ పత్రిక భారత దేశంలో కమ్యూనిస్టుల ఆహార ఆందోళన ప్రవక్తివిగూడా తెల్పింది, ఈ ఆందోళన సందర్భంలో జరిగిన అరెస్టులను గూర్చి అందోళన ఉపవిమర్శ వ్యాసంలో వ్యక్తం చేయబడింది.

కమ్యూనిస్టు మిత్రవాద పక్షీయులు కేరళలో జరిపిన ఈ ఆహార సత్యాగ్రహంలో దేశం మొత్తంమీద మొత్తం 16 వేలమంది అరెస్టు చేయబడినట్లు ఢిల్లీకి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఢిల్లీకివచ్చిన ఈ వార్తలనుబట్టి దాదాపు 60 వేలమంది ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. వీరిలో ఆంధ్రా రాష్ట్రాలలో ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నవారిని, అరెస్టు చేయబడినవారి వివరాలు ఈ విధంగా వున్నాయి.

యు. పి. లో 16 వేలమంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 3 వేలమంది అరెస్టు చేయబడినారు.

ఆంధ్రప్రదేశ్‌లో 11 వేలమంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 2300 మంది అరెస్టు చేయబడినారు.

బిహార్‌లో 10 వేలమంది సత్యాగ్రహం చేశారు. 2 వేలమంది అరెస్టయినారు. కేరళలో 10 వేలమంది సత్యాగ్రహం చేశారు. 2 వేలమంది అరెస్టయినారు. పశ్చిమ బెంగాల్‌లో 3500 మంది సత్యాగ్రహం చేశారు. 2 వేలమంది అరెస్టు అయినారు.

కేరళలో అతివాదులు ప్రారంభించిన ఆహార ధరల వ్యతిరేకాందోళనలో 8409 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు దాదాపు 34 మందిని ఈ వర్గం నాయకులను నిర్బంధంలోకి తీసుకున్నారు.

వీరి ఈ ఉద్యమం సందర్భంలో మరణిత సంఘటనలు ఏమీ జరగలేదు.

సాటిలేనివి....



రూపులో

ఎన్‌వాయ్ ఎ.సి.

సేవలో

5 వాల్వులు, 3 బ్యాండ్లు, 4 కంట్రోళ్లు

ధరలో

రు. 288/-

ఎక్‌సైజ్ పన్నులో అమ్మకంపన్ను అదనం

ఉన్న దేశాల కనుగుణముగా, అదనపు పై మెరుగు పూతలతో చక్కని విద్యుత్ప్రసారపు రేఖలతో, అందమైన రంగులతో

telecraft టెలిక్రాఫ్ రేడియోలు

జనరల్ రేడియో కార్పొరేషన్, న్యూఢిల్లీ

మె॥ సదర్న్ రేడియో ఎలెక్ట్రికల్స్ ... చిత్తూరు
మె॥ విజయ రేడియో కంపెనీ ... కడప
మె॥ రేడియో స్టాల్ ... కర్నూలు
మె॥ వంజీప్ రేడియో మార్ట్ ... వెంకటగిరి
మె॥ సత్య శాయి ఎలెక్ట్రికల్ జనరల్ స్టోర్స్ ... చీరాల
మె॥ శ్రీనివాస ట్రేడర్స్ ... తెనాలి
మె॥ శ్రీ అరవింద్ ఏజెన్సీస్ ... ప్రొద్దుటూరు



మీరు డ్రిల్లు, లాంగ్‌క్లాత్ కొనేటప్పుడు...

ట్విన్ టస్కర్

చిహ్నంకోసం చూడండి.

మీరు విశ్వసించదగిన నాణ్యతకు ఇది గుర్తు

హార్వే ట్విన్ టస్కర్

డ్రిల్లు, లాంగ్‌క్లాత్
మధుర మిల్స్ ఉత్పత్తి
నాణ్యమైన నూలుకు మారుపేరు.
మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై
మేనేజింగ్ ఏజెంట్లు: ఎ & యఫ్ హార్వే లిమిటెడ్

మధురకు చేరిన హార్వేస్

భారత విమానదళమునకు వైమానికులను ఎన్నుకొనుట

భారత విమానదళమునకు వైమానికులను ఎన్నుకొనుట ప్రారంభింపబడినది.

వయస్సు: నమోదు కాబడు తేదీనాటికి 17 నుండి 20 సం॥లు.

అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమగు విద్య. సెక్నికల్ ట్రేడ్‌లకు సైన్సు మరియు లెక్కలు చదివియుండవలెను. నాన్-మెట్రిక్ అభ్యర్థులు గ్రూప్-V ట్రేడ్‌లకు పరిగణింపబడుదురు.

శరీర ప్రమాణము : ఎత్తు 5' మరియు అంతకుపైన, ఛాతీకొలత 30" విస్తరించిన 32" ఉండవలెను. బరువు 105 పౌండ్లకు తక్కువకాకుండా ఉండవలెను. కంటిచూపు, వినికిడి, పొచూన్య ఆరోగ్యము సాధారణముగా నుండవలెను.

సెలెక్షను : రిక్రూటింగు కార్యాలయములో చేయబడు పరీక్షలలో ఉత్తీర్ణత స్థాయినిబట్టి ఎన్నిక జరుగును.

అర్హతలుగల అభ్యర్థులు తమ స్వంతఖర్చులపై స్వయముగా ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ (బేగంపేట) వద్ద ప్రతిసోమవారము ఉదయం 7-30 గంటలకు యీ క్రింద తెల్పబడిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావలెను.

(i) ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్ (మెట్రిక్/ఎస్.ఎస్.ఎల్.సి./ఎస్.యస్.సి.)
(ii) ఒక గెజెటెడ్ ఆఫీసరు లేక హెడ్‌మాస్టరు లేక ప్రిన్సిపాల్‌చే సంతకముచేయబడి, గత ఆరుమాసాలలోగా జారీచేయబడిన నడవడిక సర్టిఫికేట్.

సెలెక్షను కార్యక్రమము

అభ్యర్థులు ఈ క్రింది ప్రదేశములలోహాడ పరీక్ష/ఇంటర్వ్యూ చేయబడుదురు :

తేదీ	కాలము	పరీక్ష జరుగు చోటు
4-9-64	ఉ॥ 10 గం॥	ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, కర్నూలు.
9-9-64	ఉ॥ 10 గం॥	ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, అనంతపురం.
16-9-64	ఉ॥ 10 గం॥	ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, మహబూబ్‌నగర్
23-9-64	ఉ॥ 10 గం॥	ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, చిత్తూరు.

అభ్యర్థులు, పరీక్షకు, యింటర్వ్యూకు మరియు వైద్యపరీక్షకొరకు నాలుగు లేక అయిదురోజులు సికింద్రాబాదు (బేగంపేట) యందు యెన్నికయ్యెడి అవసరము వలెతము తెలియునంతవరకు ఉండవలసివచ్చును. అభ్యర్థులు తమ భోజనవసతుల యేర్పాటులు తామే చేసుకోవలెను. మొదటిరోజున యెన్నుకొనబడిన అభ్యర్థులే తర్వాతి రోజులలో పరీక్షింపబడుదురు.

DA-1(119)/64

గుంటూరు పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ బ॥ ఏకాదశి బుధవారం

1964 సం॥ సెప్టెంబర్ 2 బుధవారం బు॥ ఏకాదశి సా॥ 4-50; పునర్వసు సా॥ 2-35; వర్జ్యం ప॥ 3-22 ల 4-52 కు॥

బ॥ ద్వాదశి సెప్టెంబర్ 3 గురువారం గు॥ ద్వాదశి సా॥ 4-21; పుష్యమి రా॥ 12-56; వర్జ్యం ప॥ 10-1 ల 11-30 కు॥.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యురవరించిన
నరవర యప్రమేయము తన మనంబునగు రా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

చైనా వైఖరి

చైనా ఇంకోసారి కొలంబో రాజ్యాలను, అన్నింటిని కాకపోయినా కనీసం ఒక ప్రధాన రాజ్యాన్ని, పట్టి కొట్టించింది. ఇందుకు శ్రీమతి సిరిమావో బండారునాయకేగాని, లేక శ్రీ ఫెలిక్స్ బండారునాయకేగాని కించపడిలాభం లేదు. చైనాతో వ్యవహారం ఇట్లాగే వుంటుందని వారు ఎప్పుడో గ్రహించి వుండవలసింది. అయినా వారుకూడా 'లడక్ స్థావరాల' విషయంలో చైనానుంచి వచ్చిన స్పష్టమో, అస్పష్టమో అయిన ఆనారాను దేన్నో చూసుకొనే అట్లా చెప్పుకుంటారు; కాని, చైనా రెండర్థాల మాటలు మాట్లాడుతుందని గ్రహించలేకపోయారు. ఇందులో అంతకుమించి విశేషం ఏమీ లేదు.

లడక్‌లో నిన్నైనికప్రాంతంలో నెలకొల్పిన చౌకీలను ఉపసంహరిస్తే, భారతదేశమేకాదు అఖిలప్రపంచమూ సంతోషిస్తుంది. కాని ప్రపంచం సంతోషించే పని చేయడం కమ్యూనిస్టు చైనా జాతిలో గాథ, నీతిలో గానిలేదు; అందువల్లనే ఆ దేశం అబద్ధాలు ఆడడానికికూడా జంకదు. ఇప్పుడు లడక్‌లో నిన్నైనికప్రాంతంలోని స్థావరాలేవున్నాయి; అవి అక్కడవుండరాదన్నది కొలంబో ప్రతిపాదనలు చెబుతున్న విషయం. అయినా ఇప్పుడు చైనా ఆ విషయాన్ని మరుగుపరచి, ఆస్థావరాలను ఉపసంహరించాలని కోరడం మంతనాలకు షరతులు విధించడమేనని వాదిస్తున్నది. ఇంతకన్నా కృత్రిమమైన రాజనీతి ప్రపంచంలో ఎక్కడా వుండదు.

అసలు విషయం ఏమిటంటే చైనాకు కొలంబో ప్రతిపాదనలు సుతారామూ నచ్చలేదు; ఆ ప్రతిపాదనలనుఅంగీకరించడం చైనాకు ఇష్టం లేదు. వాటిలోని తక్కిన విషయాలు ఎట్లా వున్నా లడక్‌లో ఇప్పుడు చైనా ఆక్రమించుకొని వున్న 14 వేల చదరపు మైళ్ళ ప్రాంతమేగాక, అక్కడి నిన్నైనిక ప్రాంతాన్ని కూడా ఈ ప్రతిపాదనలు భారతదేశానికి చెందిన ప్రాంతంగా గుర్తిస్తున్నాయి. అక్కడ నుంచి చైనా స్థావరాలు ఉపసంహృతం కావాలనడంలో వున్న అర్థం అదే. అందుకే చైనా వాటిని ఆమోదించలేదు. ఆ ప్రాంతం ఎన్నాళ్లనుంచీ తనదేనని చైనా వాదిస్తున్నది; ఆ సంగతి ఆమోదిస్తే తప్ప చైనా మంతనాలకు రాదు. మంతనాలకు రాకపోతే, ప్రపంచ శాంతికి భంగం కలుగుతుందని గమనించి, మంతనాలకు భారతదేశం షరతులు పెడుతున్నదని ప్రచారం ప్రారంభించాలి; అదే ప్రారంభించింది కాని భారత దేశం కొలంబో ప్రతిపాదనలే ఆధారంగా పెట్టుకొని వ్యవహరిస్తున్నదని, ఆ ప్రతిపాదనలే ఉభయదేశాలనుద్దేశ్య మంతనాలకు దారితీసేవి కావాలని కోరుతున్నదనిమాత్రం చెప్పడం లేదు. చెబితే తన బండారం బయటపడిపోతుంది.

ఈ వ్యవహారంలో భారతదేశం విధానంఏమిలో స్పష్టంగా నేవుంది. శాంతియుతమైన మంతనాలద్వారా చైనాతో తగాదాను పరిష్కరించుకోవాలనే తాము కోరుతున్నామని భారతప్రభుత్వ నాయకులు పదే పదే చెప్పివున్నారు; చెబుతున్నారు. కాని చైనామాత్రం అందుకు సిద్ధంగాలేదు. అసలు ఈ సరిహద్దుల వివాదాన్ని పరిష్కరించుకోవడమే చైనాకు ఇష్టంలేదు. రష్యాతో సరిహద్దుల తగాదాలాగానే ఈ సరిహద్దు తగాదాలోకూడా చైనా తంత్రాలంతా ఇమిడివుంది. ముందు ఘర్షణలకు ఇందులో కావలసిన ఆస్కారం ఇమిడివుంది. ప్రపంచ అశాంతిని వాంఛించే దేశం ఇటువంటి వాంఛించే దేశం ఇటువంటి విధానాన్నే అనుసరిస్తుంది. అందుకే కొలంబో ప్రతిపాదనలు చైనాకు కంటకాలై పోయినాయి.

ఈ పరిస్థితిలో భారతదేశం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించవలసి వుంటుంది. చైనాతో తగాదాను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న విధానం ఒకటి; చైనా పొద్దత్యాన్ని అరికట్టడం అన్న సమస్య ఇంకొకటి-ఈ రెండు సమస్యలు ఒకదానితో ఒకటి పెనవేసుకొనివున్నాయి. చైనా ఈ సమస్యను రెండు అంచుల కత్తిలాగా సిద్ధంచేసి వుంచింది. ఎటువచ్చినా, తట్టుకునే స్థితిని భారతదేశం త్వరితగతిని సాధించడం అవసరం. మనం ఇచ్చుట మాట నిలకిడి లేని, నిజాయితీ లేని కూటరాజనీతిని, సైనిక నీతిని ఎదుర్కొంటున్నాము. ఆ సంగతి తెలిసి వ్యవహరించడం ఇటు మనకు, అటు ప్రపంచానికి కూడా శ్రేయస్కరం.

దక్షిణాది అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలపై దాడులు

ఎత్తైజులన్ను ఎగవేత ఫలితంగా కస్టమ్స్‌చర్య

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : అగ్గిపెట్టెల ఉత్పత్తిదారులు ఎంతమందికు ఎక్సైజ్ సుంకాన్ని ఎగనేశారో కనుగొనటానికి కేంద్ర కస్టమ్స్ శాఖ సిబ్బంది దక్షిణభారత్‌లోని అనేక అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలపై దాడులు జరిపినట్టు ఇక్కడకు వర్తమానం అందింది.

ఈ దాడులు ఆగస్టు 17వ తేదీన మేలం, కోయంబత్తూరు, శ్రీవిల్లిపుత్తూరు, సాతూరు, శివకాశిలో ప్రారంభమైనాయి. అవి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఎక్సైజ్ సుంకం చెల్లించిట్టు కనబడటానికి కొందరుమంది తమ ఉత్పత్తిదారులు అగ్గిపెట్టెల చుట్టూ ఉండే పట్టీలను దొంగదారిని లేక కత్తిరించినవిగాని అంటిస్తున్నారని కస్టమ్స్‌వారికి తెలియవచ్చింది. దర్యాప్తులు జరపగా ఒక అగ్గిపెట్టెపై అతికించవలసిన పట్టీని రెండుగా కత్తిరించి దానిని తరిపిగా రెండు అగ్గిపెట్టెలపై అతికిస్తున్నారని సైన ప్రకటన విడుదల అంటిస్తున్నారని, తేలింది.

ఈ ఎగవేతవల్ల ఎంత నష్టం వచ్చిందీ కస్టమ్స్ శాఖ ఇంకా లెక్కపెట్టలేదు. కాని ఒక రు 2 కోట్లకు తక్కువ ఉండదని ప్రాథమిక అంచనాలు తెల్పుతున్నాయి.

అమ్మకంపన్ను ఎగవేత: సేలం షాపులపై దాడి

సేలం, ఆగస్టు 31 : రు 40 లక్షలు ఖర్చుచేస్తానని అంచనా కట్టబడిన మొత్తం విషయంలో అమ్మకంపన్ను ఎగనేసారు అట్టిట్టు వాణిజ్య పన్ను శాఖాధికారులు సేలం, కాంచీపురం,(కృష్ణగిరి తాలూకా)లోని దుకాణాలపై ఆకస్మికంగా దాడులు జరిపి కనుగొన్నారు. పన్ను ఎగనేయబడిన ఈ వస్తువులపై వెంటనే జరిమానాలు విధించారు.

మూస్కోలో చవాన్ మంతనాలు :

సాధ్యమైనంత సహాయం చేసేందుకు రష్యా హామీ

రాజకీయమైన షరతులు ఉండవని రక్షణమంత్రి మలినోవ్‌స్కీ ఉద్ఘాటన

మాస్కో, ఆగస్టు 31 :

భారత్ తన విబంధ విధానాన్నీ, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకో గలిగేటందుకు సోవియట్ యూనియన్ సాధ్యమైనంతవరకూ సహాయం చేస్తుందనీ, ఈ సహాయానికి రాజకీయమైన షరతులేవీ వుండవనీ రష్యా రక్షణ మంత్రి మార్షల్ మలినోవ్‌స్కీ నేడు ప్రకటించారు.

భారత్ రక్షణమంత్రి వై. బి. చవాన్ గౌరవార్థం ఇక్కడి భారత్ రాయబారి టి. ఎన్. కౌల్ చేసిన విందులో మార్షల్ మలినోవ్‌స్కీ ఉపన్యసించారు. భారతదేశం విబంధ విధానాన్ని అనుసరిస్తున్నందుకు మేము ఆనందిస్తున్నాము. అభినందిస్తున్నాము. సాధ్యమైనంతవరకూ మీకు సహాయపడటం మాకు సంతోషకరంగా వుంటుంది.

ఇరుదేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదన్నది మాకు సంప్రదాయంగా వస్తున్న విధానం. మా సహాయానికి రాజకీయమైన షరతులు ఏమీవుండవు. భారతదేశానికి సహాయం చేయటంలో మాకు మరెవరితోనూ పోటీలేదు, మా వీలైనంత సుముఖమైన షరతులు సూచిస్తాము. వాటిని అంగీకరించటం అనేదీమీ ఇష్టం.

మీదేశం శాంతిని కోరుతున్నది. మాదేశమూ అంతే. అరిత్యా మనం శాంతికోసం జరుగుతున్న పోరాటంలో సహకరులం మా సహాయానికి రాజకీయమైన షరతులు ఏమీ వుండవని మరొకసారి స్పష్టం చేస్తున్నాను, ముఖ్యమైన దేమిటంటే మీరు మీ స్వాతంత్ర్యాన్ని విబంధ విధానాన్ని పరిరక్షించుకోవటమే.

అంతకుముందు భారత్ రక్షణమంత్రి వై. బి. చవాన్ కాశ్మీర్ విషయంలో భద్రతా మండలిలో మద్దతు చేసినందుకు సోవియట్ యూనియన్‌కు ధన్యవాదాలర్పించారు. చైనా భారత్ సరిహద్దు సంఘర్షణను కూడా ప్రస్తావించారు.

శ్రీ చవాన్ ఇట్లా అన్నారు: చైనా—భారత్ సరిహద్దు వివాదం సందర్భంలో కూడా మా పరిస్థితిని మీ ఈదేశంలో సక్రమంగా అర్థం చేసుకొన్నారన్న సంగతి మాకెంతో సంతోషకారణమయింది. మాకులిగిన కష్టాలలో మీరు చేసింది చాలా ప్రోత్సాహాన్నిచ్చింది. అందుకు మేము కృతజ్ఞులం.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు ఆయురారోగ్యైశ్వర్యాలు కాంక్షిస్తూ శ్రీ చవాన్ ఇట్లా అన్నారు. భారత్ రష్యాలమధ్య స్నేహానుబంధాన్ని పెంపొందించిన రష్యన్లలో ముఖ్యులు శ్రీ కృశ్చేవ్ శాంతి, నిరాయుధీకరణ, అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధం, వలస విధానాన్ని, జాతి వివక్షతనూ నిర్మూలించటం అనే ఉన్నతశయాల సాధనకై సోవియట్ యూనియన్‌తో కలిసి కృషిచేయటం మా కెంతో ఆనందకరమైన విషయం.

భారతదేశ మాతన ప్రభుత్వం జవహర్‌లాల్ నెహ్రూ విధానాలనే అనుసరించటానికి నిశ్చయించుకొన్నది. సోవియట్ యూనియన్‌తో స్నేహ సంబంధాలను సమర్థించుకోవటం ఆ విధానాలలో ఒకభాగం,

రాయబారికౌల్ రష్యారక్షణమంత్రిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇట్లా అన్నారు: శ్రీ చవాన్ రాకవల్ల ఖచ్చితమైన ఫలితాలు కొన్ని వుండేమాట నిశ్చయమే. అయితే మీరు ఇచ్చే దానితో ఎట్టి ప్రమేయంలేకుండా స్వతంత్ర భారతదేశపు రక్షణమంత్రి మొట్టమొదట పారిక్కడికి రావటానికి పరస్పర గౌరవ అన్యోన్య సహకార భావాలతో సంభాషణలు జరగటానికే మేము అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మనవిచేస్తున్నాను.

మిగ్‌విమాన ఫాక్టరీ సందర్శనం

ఈ విందుకు ముందు శ్రీ చవాన్ మిగ్ విమానాల ఫాక్టరీ జరిపి చూశారు.

అధ్యక్షుల సోవియట్ అధికారులతో ఒక గంటసేపు భారతదేశానికి కావలసిన రక్షణ సామగ్రిగురించి చర్చించారు.

ఈ చర్చ 'స్నేహపూర్వకంగా,ప్రయోజనకరంగా' జరిగిందని భారతీయ అధికారులు అన్నారు. మరే విషయాలూ తెల్పలేదు. సైనిక సామగ్రిని ఇక్కడ కరీదు చేయటానికి పరిశీలిస్తామే అవకాశం, చర్చించబడిన అంశాలు ఒకటని మాత్రం చెప్పారు.

శ్రీ చవాన్ కలుసుకొన్నవారిలో రష్యావిదేశీ ఆర్థిక సంబంధాల సంఘం అధ్యక్షులు ఒ. వి. ఆర్కిపోవ్, విదేశీ సహాయ విషయాలు చూసే ఇతర నిపుణులూ వున్నారు.

జనరల్ చౌదరి తిరుగు ప్రయాణం

శ్రీ చవాన్‌తో ఇక్కడికి వచ్చిన భారత పదాతి దళాధిపతి జనరల్ జె. ఎన్. చౌదరి వెంటనే స్వదేశం వెడుతున్నట్లు భారతీయ వర్గాలవారు చెప్పారు.

'జనరల్ చౌదరి కొన్ని చూడటానికి వచ్చారు. చూశారు. కనుక వెళ్ళిపోతున్నారు.' అని ఒక అధికారి అన్నారు.

సోవియట్‌లోని తేలికరకం టాంకులను కూడా చూడానికి జనరల్ చౌదరి తమ వెంటవస్తున్నారనీ, అవి ఆయనకు నచ్చితే కొన్నిటాంకులు సంపాదించటానికి ప్రయత్నిస్తామనీ ఢిల్లీ నుంచి బయల్దేరేటప్పుడు శ్రీ చవాన్ చెప్పివున్నారు.

శ్రీ చవాన్ రాత్రి బయలుదేరి లెనిన్‌గ్రాడ్ వెళ్ళారు. ఒక వారం రోజులపాటు ఆయన రష్యాలో పర్యటిస్తారు. ఈలోగా ఇక్కడ సాంకేతికస్థాయిలో సంభాషణలు సాగుతూ వుంటాయి.

అమెరికాలో జనాభా పెరుగుదల సమస్య

వాషింగ్టన్, ఆగస్టు 31 : ప్రస్తుత జనన రేటు ప్రకారం 20వ శతాబ్దాంతానికి అమెరికాలో జనాభా విపరీతంగా పెరిగిపోతుందని "పాప్యులేషన్ రిఫరెన్స్ బ్యూరో" తెల్పింది.

అమెరికా జనాభా లెక్కల సంస్థ ఇచ్చిన వివరాలను ప్రకటిస్తూ నిన్న ఈ బ్యూరోలో అమెరికా జనాభా 2000వ సం॥లో 32 కోట్ల 60 లక్షలు, 2010 లో 48 కోట్ల 70 లక్షలు ఉంటుందని వ్రాసింది. ప్రస్తుతం అమెరికా జనాభా 19 కోట్ల 20 లక్షలు.

పేదవారికన్నా ధనికులలో జననరేటు ఎక్కువగా పెరుగుతున్నది. అందరికన్నా ఎక్కువ రేటు రోమన్ కేథలిక్కులలో, అందరికన్నా అక్కువ యూదులలో, మధ్యరకంగా ప్రొటెస్టెంటులలో కనబడుతున్నది. పట్టణ వాసులలోకన్నా పల్లెవాసులలో జననరేటు ఎక్కువగా ఉన్నది. నీగ్రోల జననరేటు శ్వేత జాతీయులలోకన్నా బాగా ఎక్కువగా ఉన్నది.

1963లో అమెరికాలో 35 ఏళ్ల స్త్రీకి పగటున 2.7 మంది పిల్లలు ఉన్నట్లు తెలియచేయబడింది.

మహావీర్ త్యాగి

[మాజీ కెప్టెన్ అనంత్‌సింగ్]



శ్రీ త్యాగి

1930 ప్రాంతాలలో, భారతదేశం రెండుగా విభజించబడని రోజుల్లో ఒకప్రదాది మతకలహాలు చెలరేగినప్పుడు, యు.పి. కాంగ్రెసు నాయకునిగా ఉన్న శ్రీ మహావీర్ త్యాగి ఆ ప్రాంతాలను సందర్శించి అక్కడ శాంతిని స్థాపించటానికి నిశ్చయించుకున్నారు. ఈ మహాకార్యంలో ఆయన గాంధీజీని ఆశీర్వదించవలసిందిగా కోరారు. గాంధీజీ తన సహజ ధోరణిలో ఇలా అన్నారు— నవేంయకు దీవించారి ? మతోన్మాదులు నిన్ను కత్తితో పొడిచి చంపి నడివీధిలో నీ శవాన్ని పారేసినప్పుడు మాత్రమే నీవు నా దీవెనలు అందుకో గలవు. అప్పుడే నేను ఆనందసాగరంలో తేలియాడుతూ దీవెనలు కురిపించగలను."

ఇప్పుడు కేంద్ర పునరావాసమంత్రిగా పని చేస్తున్న శ్రీ త్యాగి అఖిలభారత కాంగ్రెసు సంఘం క్రింద్రటి సారి బొంబాయిలో సమావేశమైనప్పుడు ఈ సంఘటనను స్మరణకు తెచ్చుకున్నారు. గాంధీజీ ఆశించిన ప్రమాణాన్ని తాము అందుకోలేక పోయామని, మతకల్లలాలు వేలాదిమంది ప్రాణాలను బలితీసుకున్నప్పటికీ తాము ప్రాణాలు నిలబెట్టుకోగల్గామని శ్రీ త్యాగి బాధపడ్డారు.

ఇటీవల జరిపిన గోష్ఠిలో శ్రీ త్యాగి మళ్ళా ఈ విషయాన్ని గూర్చి ప్రస్తావించారు. "మతద్వేషం, హింసాకాండలు ఆవరించిన క్షేత్రం లోకి దుమికి తూర్పు పాకిస్తాన్‌నుండి ఛిన్నాలు, పశ్చిమ బెంగాల్‌లోనికి నిరంతర ప్రవాహంగా తరలి వస్తున్న వేలాదిమంది మతకల్లలాలబాధితుల అవసరాలను చూడవలసిన భాధ్యత మీద పడటం నా దురదృష్టం." జాతీయతకు సంబంధించిన ఈ పని శ్రీ త్యాగినంటి ధైర్యశాలి, గాంధీజీ సంప్రదాయాలను తూ.చ. తప్పకుండా అనుసరించే వ్యక్తిచేతికి రావటం భారత దేశ సుకృతం.

"నేను ఇటీవల శ్రీ త్యాగిని ఆయన అధికార నివాస గృహంలో కలుసుకున్నాను. ఆయన వయస్సు 64 సంవత్సరాలైనప్పటికీ ఆయన నాకు అంతకన్నా కనీసం పదేళ్ళు చిన్న వారిలా కనబడ్డారు. నేను గతశతాబ్దం చివరి సంవత్సరం చివరిలో చివరి తేదీన పుట్టాను" అన్నారాయన హాస్యధోరణిలో. నేడు భారతప్రభుత్వం ఎదుర్కొంటున్న అత్యంత జటిలసమస్యలలో ఒకటైన నిర్వాసితుల పునరావాససమస్యను పరిష్కరించటంలో ఆయన ఆత్మ విశ్వాసాన్ని, కృతనిశ్చయాన్ని ప్రకటించారు.

బ్రిటిష్ సైన్యంలో చేస్తున్న ఉద్యోగాన్ని విడిచిపెట్టి శ్రీ త్యాగి 1920 లో గాంధీజీ సత్యాగ్రహోద్యమంలో చేరారు. అందుకు సైనికకోర్టు ఆయనను విచారించింది. శ్రీ త్యాగి మొత్తానికి పదేళ్ల శిక్షను తప్పించుకుని బైటపడగల్గారు. అయితే సత్యాగ్రహోద్యమంలో ఆయన దాదాపు 11 సార్లు జైలుకు వెళ్ళారు. ఆయన తనజీవితంలో ఒక దశాబ్ద కాలాన్ని జైలు కటకటాలవెనుక గడిపారు.

సత్యాగ్రహోద్యమంలో చేరుకోవలసిందిగా కోరుతూ శ్రీ త్యాగి మహాత్ముని వద్దకు వెళ్ళినప్పుడు ఆయన కటువుగా "నీకేం కావాలి?" అడిగారు. "మా సైన్యంలో అధికారిగా పని చేయటానికి వచ్చాను" అని శ్రీ త్యాగి వెంటనే జవాబిచ్చారు. తన సైన్యంలో అధికారులు ఎవరూ లేరని, సైనికులు జనరల్ హోదా వారు మాత్రమే ఉన్నారని గాంధీజీ చెప్పారు. "అయితే నన్ను జనరల్‌గా చేర్చుకోండి" అని శ్రీ త్యాగి అడిగారు. గాంధీజీ నవ్వారు. ఒకప్పు కొనుక్కుని జిల్లా అంతటా తిరుగులేకుండా బ్రిటిష్‌వస్తువులను బహిష్కరించవలసిందిగా దండోరా వేయవలసిందిగా ఆయన శ్రీ త్యాగికి సలహాఇచ్చారు. అప్పటి నుండి శ్రీ త్యాగి కొన్నిసార్లు పార్టీ కోసం, తనకోసం ఈ దండోరా వేస్తూనే వచ్చారు.

ఒకసారి శ్రీ త్యాగి ఆనవాయితో గాంధీజీని విడిచిపెట్టి తీవ్రచర్యలు తీసుకునే విప్లవకారుల ముఠాలో చేరారు. అధికారుల రహస్యాలు వెలికితీయటానికి ఆయన పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఇంట్లో నౌకరుగా కుదిరారు. కాని కొన్నాళ్ళకు ఆయన తిరిగి కాంగ్రెసులో ప్రవేశించారు. రాష్ట్రసంఘానికి కార్యదర్శి పదవినికూడా నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం రావటంతో ఆయన 1951 లో నిర్బంధాలు తీసుకునే రాజ్యాంగ సవరణలో చేరారు. భారత ప్రస్తుతరాజ్యాంగాన్ని రూపొందించటంలో చురుకైన పాత్రను తీసుకున్నారు.

ఆ రోజు ఏప్రిల్ 16 వ తేదీ శ్రీ త్యాగి సంస్థానాధీశుల్ని పట్టించుకోరుకాని ఆ నెల ఆ తేదీకి మాత్రం తమజీవితంలో విచిత్రమైన పాత్ర ఉన్నదని ఆయన స్నేహితులకు చెప్పారు. 1953 ఏప్రిల్ 16 వ తేదీన ఆయన రక్షణవ్యవస్థ మంత్రిపదవికి వచ్చారు. 1957 ఏప్రిల్ 16 వ తేదీన ఆయన ప్రభుత్వంనుండి రాజీనామా ఇచ్చి వెళ్ళిపోయారు. ఆ శాఖను శ్రీ కృష్ణమీనన్ స్వీకరించారు. పునరావాస మంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేసినది కూడా 1964 ఏప్రిల్ 16వ తేదీయే.

ఇటీవల శ్రీ త్యాగి ప్రకటించిన పూర్వస్మృతులలో చిత్రమైనవి, ఉత్తేజాన్ని కల్గించే గాథలు అనేకం ఉన్నాయి. శ్రీ త్యాగి నిర్భీతిగా ఎదురునిలవటం చూసి బులంద్‌షహర్‌లోని ఒక బ్రిటిష్ మేజిస్ట్రేటు ఆయనకు చెంపపెట్టు ఇవ్వాల్సిందిగా ఒక కానిస్టేబిలుకు ఉత్తర్వు ఇచ్చాడు. ఆ పోలీసు తటపటాయింపుతో, అయిష్టతతో ఏదో ఒక్కటాగు ఆ పనిని కానిచ్చాడు. దీనితో ఆ బ్రిటిష్ అధికారి ఆగ్రహానికుడై, తీవ్రచిట్టి మరొకసారి చెంప ఛెళ్ళుమనిపించాలని ఆదేశించాడు. అంతే! చేతులకు సంకెళ్ళువేయబడిన ఈ కాంగ్రెసునాయకుని తల మీద రెండు దెబ్బలు తగిలాయి. ఈ అమానుషకృత్యం కోర్టుకు హాజరైన త్యాగి అభిమానులలో ఆగ్రహాన్ని రెచ్చగొట్టింది. వారు ఆ బ్రిటిష్ న్యాయమూర్తిపై పగ తీర్చుకోవటానికి ముందుకు త్రోసుకొనివెళ్ళారు. న్యాయమూర్తి కోర్టునుండి పారిపోయారు కాని కాని అక్కడనుండి తప్పించుకుని వెళ్ళ లేక పోయారు. శ్రీ త్యాగి కనికరంచూపి జనంచేవు తిరిగి అగ్రహాన్ని అణచుకోవలసిందిగా ప్రార్థించారు. తర్వాత ఆయన వణికిపోతున్న మేజిస్ట్రేటువైపుకు తిరిగి అభయమిచ్చారు. "నిమ్మల్ని కాపాడటానికి మిమ్మల్ని మృత్యువు నుండి రక్షించటానికి నేనొక్కడే ఇక్కడే ఉన్నాడు." అని చెప్పారాయన.

వేరొకసారి శ్రీ త్యాగి మరొక బ్రిటిష్ అధికారితో తలపడవలసి వచ్చింది. డెహ్రాడూన్ నగరమంతటా నర్వసమ్మేళన జరపాలని శ్రీ త్యాగి కోరారు. దానితో డెహ్రాడూన్ జిల్లా మేజిస్ట్రేటు కోపగించుకుని మామూలు వేళకు ఎవరైతే తమ దుకాణాలు తెరువరో వారిని అరెస్టు చేసి, చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించినందుకు కోర్టులో విచారిస్తామని ప్రకటించారు. ఒక్కవర్తకుడు మినహా మిగతా అందరూ సమ్మెలో పాల్గొన్నారు. శ్రీ మహావీర్ తిన్నిగా ఒకచేతిలో తమ చంటిపాపను, వేరొకచేతో కాంగ్రెసుజెండాను పుచ్చుకుని ఆ వర్తకుల దుకాణంముందు ఒక శిబిరం వేసుకుని కూర్చున్నారు. దుకాణం మూసివెయ్యక పోతే మరణంచేంతవరకు నిరాహారదీక్షను పూని తమ జీవితాన్ని, తమ కుటుంబసభ్యుల జీవితాలను తుదముట్టిస్తామని ఆయన బెదిరించారు. ఈ విషయాన్ని వ్యక్తిగత పరుపుపెట్టెలకు సంబంధించిన విషయంగా భావిస్తూ వచ్చిన జిల్లామేజిస్ట్రేటు అనేక మంది పోలీసులను వెంట బెట్టుకుని ఆ స్థలాన్ని చేరుకున్నారు. తోడనే శ్రీ త్యాగి ఒక దూరదర్శన యంత్రాన్ని అడిగి పుచ్చుకుని, దుకాణం మూసివేయవలసిందిగా వర్తకుని ప్రాధేయపడసాగారు. వేలాదిమంది గుమిగూడి ఈ ఇరువురిమధ్య జరుగుతున్న సంఘర్షణను తిలకించారు. వీరిలో ఒకరిది భుజబలం, మరొకరిది నైతికబలం. చివరకు ఆ దుకాణదారు తనకొట్టు మూసి వేశాడు. ఆ బ్రిటిష్ అధికారి శ్రీ త్యాగి వద్దకు వెళ్లి ఆయనను అభినందించారు. అందరూ అనుకున్నవిధంగా ఆయన శ్రీ త్యాగిని అరెస్టు చేయించలేదు.

మంత్రిపదవి నిర్వహణలో శ్రీ త్యాగి ప్రతి కదలిక, సిబ్బందికి ఆయన ఇచ్చే ప్రతిఉత్తర్వు, ప్రతి హితవచేశం ఆయనమన్న మెలుకువను, విషయపరిజ్ఞానాన్ని తేటతెల్లం చేస్తాయి. ఆయన అనుసరించే వైఖరి నిర్లక్ష్యపూర్వకంగా సజీవమ్మనదిగా ఉంటుంది. ఆయన కార్యాలయానికి ఢజన్లకొద్దీ వచ్చిపోతుంటారు. వారు చెప్పే విషయాలను ఆయన సానుభూతితో అవగాహన చేసుకుంటారు. జీవితమంతా ఆయన ప్రజాసేవకుడిగానే ఉన్నారు. ఇప్పుడు ఆయనచేతికి అధికారదండం రావటంతో ప్రజలు స్వేచ్ఛగా ఆయనవద్దకు వచ్చి తమ బాధలను వెళ్ళబోసుకుంటారు. తనను చూడటానికి వచ్చినవారి నందరినీ ఆయన చూడకుండా పంపివేయరు. ఎవరు ఎటువంటి ఫిర్యాదు చేసుకున్నా నిర్లక్ష్యం చేయరు. తూర్పు పాకిస్తాన్ నుండి భారత్‌కు వచ్చిన నిర్వాసితుల పునరావాస సమస్యపై తమ రాజకీయజీవితాన్ని పణముడ్డి ఉంచటానికి తాము కృతనిశ్చయం చేసుకున్నామని ఆయన నాతో చెప్పారు. ఇదివరలో ఆయన గాంధీజీ ఆశీస్సులను పొందగల అర్హతను సంపాదించి ఉండవలసివచ్చేది. కాని ఇప్పుడు ఆయన గాంధీజీ ప్రమాణాన్ని అందుకోవటానికి కృతనిశ్చయులై ఉన్నారు. భారత పునరావాసమంత్రి అద్భుతమైన వ్యక్తి — ధైర్యసాహసాలు, అధికారం, సమ్మోహనతతో అసాధారణమైన ఆత్మార్పణభావంతో నిండిన వ్యక్తి.

లేఖలు

రాజోలు ఆస్పత్రి

ఆర్యా,

రాజోలు తాలూకా కంతటికీ రాజోలులో గల ప్రభుత్వము తాలూకు చిన్న ఆసుపత్రి ఒక్కటే గతి. దీనిలో బహు కొద్దిమంది రోగులకు మాత్రమే వసతి గలదు. ఈ ఆస్పత్రి చాలక సామాన్యులు ఇబ్బంది పడుచున్నారు. వేర్పర్లు మంచితనంగల డాక్టర్లు ఇక్కడ పనిచేస్తున్నప్పుడు ఎక్కువ మంది రోగులు యిక్కడకే వచ్చి వసతిలేక, నిస్సహాయులై వెళ్లిపోతుండడం జరుగుతున్నది. శుశ్రూషాస్త్రికి ఇంకను కొన్ని వార్డులు కట్టించి కావలసిన పరికరాలు, మందులు యిచ్చే ఏర్పాటు చేసినచో రోగులు వ్యయప్రయాసలకు లోనై పెద్ద ఆసుపత్రికి వెళ్లవలసిన అగత్య ముండదు. ఇందువలన హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రులలో యిప్పుడున్న రద్దీ కొంత తగ్గుతుంది.

గానుక స్థానిక ప్రజలు, నాయకులు ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తేవడం ప్రభుత్వం దీనిని గూర్చి ఆలోచించి చర్య తీసుకొని వెంటనే ఈ ఆసుపత్రి అభివృద్ధికి ఏర్పాట్లు చేయడం చాలా ముఖ్యం.

(పిఠాపురం) ఎం. వెంకటరెడ్డి.

(పి. గన్నవరం మండలి సభ్యుడు)

వాయల్పాడు ఆస్పత్రి

ఆర్యా !

వాయల్పాడులోని ప్రభుత్వ ఆస్పత్రికి రెండు నెలలుగా డాక్టరు లేడు. ఈ ఆస్పత్రిలో కనీసం 10 మంచాలైనా ఉంటే కొద్దిపాటి సౌకర్యమైనా ఉండేది. వాయల్పాడుకు 8 మైళ్లలోపు ప్రాంతంలో ప్రైవేటు డాక్టర్లు కూడా లేరు. వాయల్పాడులోను, చుట్టుపట్ల గ్రామాలలోను మొత్తం జనాభా 20 వేలు. 10 వేల జనాభా ఉన్న వాయల్పాడు పంచాయతీ ప్రాంతంలో, ఇతర ఆస్పత్రులకు పోయి చికిత్స పొందుటకు తగిన ఆర్థిక స్తోమతు కలవారు నూటికి 10 మంది ఉంటారు. తక్కిన వారంతా కూలి చేసుకొని, కొండ కర్రెట్టెలమ్మి జీవించువారే.

ప్రమాద స్థితిలో ఉన్న రోగిని పరీక్ష చేయించేందుకు కూడా మేము నోచుకోలేదు. చికిత్సార్థం వచ్చువారి పరిస్థితి అయోమయంగా ఉంది. ప్రభుత్వం వారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వెనుకబడిన మా తాలూకా కేంద్రంలో నైనా సరే పాయం ప్రజలకు అందుబాటులో ఉండుటకు చూచేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

(వాయల్పాడు) పి. వి. రాజారెడ్డి.

సూనెపల్లెలో మురికికాల్వలు

ఆర్యా! కర్నూలుజిల్లా పిరిటి ప్రాంతంలోని సూనెపల్లెలో రోడ్ల కిరువైపుల మురికి కాల్వలు సరిగా లేనందున మురికి నీటిపారుదల సక్రమంగా లేదు. ఫలితంగా దోమల బాధ ఎక్కువై, రాత్రిపూట నిద్రలేక ప్రజలు చాలా బాధపడుచున్నారు.

మునిసిపాలిటీ వారు శ్రద్ధవహించి, మురికి నీరు సక్రమంగా పారునట్లు కాల్వలను బాగుచేయించాలనీ, పరిసరాలా డిపార్టుమెంటు వారు దోమలను నిర్మూలించి ప్రజల ఆరోగ్యమును కాపాడవలెననీ, ఈ విషయములో పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలనీ కోరుచున్నాను.

(సూనెపల్లె) ఎస్. సుబ్బారావు.

హోనీ ★ ★ కార్ల్ ఆండర్సన్




భారతప్రభుత్వం రక్షణ నిమిత్తం అధిక వ్యయ

విజయవాడ గృహదహనాల కేసులు :

'ముద్దాయితో నాకున్నది మినహాయిస్తే సంబంధం మాత్రమే'

ఇప్పటికీ భయంతోనే మామూలుగా తిరుగుతున్నట్లు సాక్షి అమీనాబీ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బందరు, ఆగస్టు 29 : కృష్ణలంక గృహదహనాలకు సంబంధించిన కేసులో విచారణ మూడవ రోజు నేడు ప్రత్యేక అసిస్టెంట్ స్పెషల్ జడ్జి శ్రీ సి.వి.అవధాని కొనసాగించారు.

నేడు ప్రారంభంలో ముద్దాయి తరఫు వకీలు శ్రీ పిన్నమనేని లింగయ్య కౌంటరి సాక్షి అమీనాబీని రెండవ కేసులో ప్రశ్నలు వేశారు. వేటితో ఈ సాక్షి పూర్తయింది.

క్రాస్‌పరీక్షలో అమీనాబీ ఈ విధంగా చెప్పింది! "నేను నే అంటే కృష్ణలంకలోనే ఒక పరివేష్ట సందులో. అవాడు జిందాలు ఎట్టుతారు. మే డే ఉత్సవం అప్పు ఏ ఉత్సవానికీ నేను వెళ్లలేదు. ఇతర ఉత్సవాలున్నాయన్న విషయం నాకు తెలియదు. కృష్ణలంకలో ఒక్కసారైనా రాజాగారే ఈ ఉత్సవం చేశారన్నది నిజంకాదు. పోలీసులు విచారించినప్పుడు రెండు ఉత్సవాలూ జరిగాయనే చెప్పాను. రెండువర్గాల జెండాలు ఒక్కసారే ఎత్తారు. కాని రెండు ఊరేగింపులూ ఒక్కసారే జరగలేదు. ఊరేగింపు వెంట నేను వెళ్లలేదు. ఆ ఊరేగింపు ఏ వీధులద్వారా వెళ్లిందో చెప్పలేను. అలాగే పోతరాజుగారి ఉత్సవంలోకూడ ఏయే వీధులలో వెళ్లిందో చెప్పలేను. ఎక్కడాగిపోయిందో చెప్పలేను. పోతరాజుగారి వూరేగింపు బయలుదేరినప్పుడు నేను నా ఇంటి ఎద్దనే ఉన్నాను.

"తేదీలు, నెలలు, సంవత్సరాలను లెక్కబెట్టే తీరు నాకు తెలియదు. నాకు నెలలు లెక్కబెట్టలు కునే అలవాటులేదు. 14 సంవత్సరాల క్రితం మాత్రమే కృష్ణలంకలో ఇళ్లు నిర్మించారన్న విషయం నాకు తెలియదు! మా తల్లిగారు 20 ఏళ్లనుంచి కృష్ణలంకలో ప్రముఖులవద్ద ఉంటున్నారు. ఒకటవ ముద్దాయి ఇంటిని రెండేళ్లక్రితం జరిగిన మునిసిపల్ ఎన్నికలవాటినుంచీ ఎరుగుదును. ఆ ఎన్నికలలో వెంకటరత్నం వెగ్గారు. ఆ ఎన్నికలలో పనిచేశాను. కాని నాకు వోటర్ల జాబితా ఏది ఇవ్వలేదు. కృష్ణలంకలో ఫలానావారు వోటర్లని నాకు తెలియదు. ఫలానావారు వోటర్లని నాతో ఎవరూ చెప్పలేదు. ఫలానావారిచేత వోట్లు వేయించమని నాతో ఎవరూ అనలేదు. ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీకి ప్రచారం చేశానని అనడానికి నా వోటేమాటలప్పు వేరే విరిగ ఏమీలేదు. కంకి కొడవలి గుర్తుకే వోట్లు వేశానని నేను ప్రచారంచేశాను. ఆ ఎన్నికలో వెంకటరత్నం గుర్తు వున్నాడు. కంకి కొడవలి గుర్తు ఆ ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీదనే పోటీచేసింది. నేను ఇదివరకే చెప్పిన ఇంటి అమెభర్త అసలు పేరు నాకు తెలియదు. నాయుడంటారు. ఆయన తాపీ మేస్త్రీగా పనిచేస్తారనడం నిజంకాదు. నాయుడుగారిం[illegible] ఏడాది ఉన్నాం. ఆ భార్యాభర్తల మధ్య నా వల్ల తగవు రావడం అప్పుడు నమ్మి[illegible] పడలేదనడం నిజంకాదు.

హమీదుతో నాకు సంబంధం లేదు

"హమీద్ అయితా రాములు పార్టీ. అతని పూర్తిపేరు అబ్దుల్ హమీద్. అతని అత్తగారి వూరు ఉయ్యూరని తెలుసు. మేము హమీద్ ఇంట్లో మకాం లేము. హమీద్ ఇంట్లో భార్య పేరు మహబూన్నీసా. మేము ఉన్నామనడం నిజంకాదు. హమీద్‌కు, నాకు సంబంధం ఉన్నదని నన్ను హమీద్ భార్య వాళ్ల ఇంట్లోనుంచి వెళ్లగొట్టారన్న వంగతి నిజంకాదు. నాకు మూడు విహాలు [illegible]యాయనీ, ముగ్గురితో కాపురం చేశానని విషయం నిజంకాదు. బందరులో [illegible]ద్ మస్తాన్ అనే ఆయన నాకు తెలియదు. నాకు తెలిసినదల్లా రజాక్ (ముద్దాయి) ముగ్గురు మస్తానే. నా వెనిమిట 70—80 [illegible]ళ్లవాడుకాదు. ఆయనకు 50 సంవత్సరాలు [illegible]ంటాయి.

"రజాక్ ఉన్నది అతని సొంత ఇల్లే. రజాక్ అన్నదమ్ములు ముగ్గురు. మూడవ సోదరుని మస్తాన్‌అల్లా బక్స్ అంటారు. రజాక్ తల్లి హోటల్‌కు లైసెన్సు ఉందో, లేదో నాకు తెలియదు. ఆ లైసెన్సు రజాక్ పేరే ఉన్న వంగతి నాకు తెలియదు. మస్తాన్ వారీ డ్రైవరుకూడ. అతను అప్పుడప్పుడు వారీ డ్రైవరుపని చేస్తాడు. హోటల్ పక్కనే సైకిల్ షాపు ఉంది. ఆ షాపు, హోటల్ మస్తానుకు, రజాక్ తల్లికి చెందినవి. ఈ విషయం ఇతరులు చెప్పగా విన్నాను. రజాక్ తల్లి ఎప్పుడూ హోటల్‌లోనే ఉంటుంది. కాబట్టి అది ఆమెదేయని అనుకుంటున్నాను. హోటల్ పక్క కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుగది ఏదీ లేదు.

"8—6—64న దెబ్బలాట జరిగినది. లాకుల వద్ద, కాని మా ఇంటి దగ్గరకాదు. మేజిస్ట్రేటుగారివద్ద ఈ విధంగానే చెప్పాను. కొన్నెట మా ఇంటివద్ద జరిగినదని చెప్పలేదు.

"కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు మా ఇంటికి కనిపించదు. కట్టు ఎక్కేటప్పు కనుపిస్తుంది.

దెబ్బలాటలో నా బంధువులు లేరు. దెబ్బలాట చూడడానికి మాత్రం వెళ్లాను. ఆ కొట్లాటలో నాకు స్నేహితులెవరూ లేరు. కాని నాకు తెలిసిన వెంకటరత్నంపార్టీ వారున్నారు. ఆ కొట్లాటలో ఆడవారు, మగవారు చాలామంది గాయపడ్డారు. నేను వెళ్లేసరికి దెబ్బలాట అయిపోయింది. అయితే రాములకు దెబ్బలు తగిలాయి. ఇవతలి పార్టీలో ఇద్దరికి తగిలాయి. రెండు పార్టీల వారూ ఒకగుంపుగా పోలీసు ఉన్నారు. అవతలి పార్టీలో దెబ్బలు తగిలిన రాములనుతప్ప ఎవరినీ చూడలేదు. నేనా కొట్లాట జరిగిన స్థలానికి వెళ్లలేదనీ, వెళ్లినట్లు పోలీసులు చెప్పగా సాక్ష్యం చెప్పుతున్నానని అనడం నిజంకాదు. దెబ్బలు తగిలిన వారిని నేను చూడలేదు. నేను ఇంటికి వచ్చేటప్పుడు ఇంట్లో పిల్లలు ఏడుస్తూ ఉన్నారు. నా పిల్లలు ఏడ్చారని అనడం నిజంకాదు. నా పిల్లలు ఏడ్చారని నా తల్లి చెప్పగా విన్నాను. నేను ఇంటికి వచ్చేటప్పుడు ఇంట్లో

ఫ్రిగేట్ ప్రాజెక్టుకు బ్రిటిష్ సహాయం

టోరీ ప్రభుత్వం వైఖరిలో అనుకూలమైన మార్పు : ఒప్పందం కుదిరే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 31: తన నౌకాబలాన్ని ఏర్పాటు చేసుకోడానికిగాను భారత దేశం అటు కమ్యూనిస్టు దేశాలలోను, ఇటు కమ్యూనిస్టేతర దేశాలలోను కూడా యుద్ధనౌకల కోసము, జలాంతర్గాముల కోసము ప్రయత్నాలు చేస్తున్నది.

ప్రస్తుతం బ్రిటన్‌లో ఒక భారత నౌకాబలోద్యోగుల బృందం ఒకటి బొంబాయిలో 'లీండర్' రకం 'ఫ్రిగేట్ల'ను ఉత్పత్తిచేసేందుకు సహాయాన్ని సాధించడానికి, ఇందుకు సంబంధించిన బేరాన్ని ఫైనలు చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నది.

ఇటువంటి "ఫ్రిగేట్ల"ను మూడింటిని ఈ సహాయంలో నిర్మించాలని భారత్ ఆశిస్తున్నది.

ఫ్రిగేట్ల నిర్మాణంలో "నిక్కర్స్" అనే బ్రిటిష్ కంపెనీ సహాయంచేయవచ్చు. ఈ వ్యవహారంలో బ్రిటిష్ టోరీప్రభుత్వం పూర్వంకన్నా అనుకూలమైన వైఖరిని ఇప్పుడు ప్రదర్శిస్తున్నట్లు ఇక్కడికి చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అని బ్రిటిష్‌పార్లమెంటులో ఈనడుమ ఈ వ్యవహారం ప్రస్తావనకు వచ్చింది. ఆ ఆనంతరం దీన్ని గూర్చి లండన్, ఢిల్లీలమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయని, అందువల్లనే భారత నౌకాబలోద్యోగి బృందం లండన్‌కుపోవడం సంఘటిల్లిందని అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

అంతే ఇప్పుడు భారత రక్షణమంత్రి బ్రిటన్‌కు యాత్రసాగించడానికి పూర్వమే ఈ ఫ్రిగేట్లనిర్మాణం విషయంలో ఆర్థిక సహాయానికి సంబంధించి ఏదో ఒప్పందం ఒకటి కుదరవచ్చునని, ఈ సహాయం సుమారు 30 లక్షలపౌను స్టెర్లింగుదాకా వుండవచ్చునని తెలుస్తున్నది.

ఇప్పుడు ఈ వ్యవహారం సాగుతున్న మంత్రాలతో భారత్ హైకమీషన్‌కు, బ్రిటిష్ విజ్ఞానశాఖగా గూడా సంబంధం వున్నదని, ఈ మంత్రాలు హైకమిషన్ ఉద్యోగులు, బ్రిటిష్ విజ్ఞానశాఖ ఉద్యోగులు గూడా పాల్గొంటున్నారని, ఈ 'ఫ్రిగేట్' ప్రాజెక్టుకు ఆగురీతిని సహాయం సమకూర్చడం ఎట్లాగో ఆలోచన చేస్తున్నారని తెలియవస్తున్నది.

ఇప్పుడు ఈ 'ఫ్రిగేట్' ప్రాజెక్టుకు సహాయాన్ని సమకూర్చడానికి రెండుపద్ధతులు వున్నట్లు పేర్కొనబడుతున్నది. (1) బ్రిటన్‌లో ఎగుమతి పరపతిపరిమితి చట్టంక్రింద మార్కెట్‌లో బుణాలుచేయడం. (2) భారత ప్రభుత్వం, దిక్కర్స్‌కంపెనీలమధ్య నూటి ఒప్పందాన్ని కుదిర్చి, దాని నిర్వహణకు కావలసిన అప్పులను ఏదోవిధంగా సమకూర్చడం.

ఈ సందర్భంలో ఇండోనేషియాకు రష్యా చేసిన సహాయం విషయంగూడా ప్రస్తావనకు వస్తున్నది. ఆ దేశానికి రష్యా పటిష్టమైన నౌకాబలాన్ని సమకూర్చిపెట్టింది. భారత దేశం గూడా తన 3 వేల మైళ్ల తీరసంరక్షణకు అంతకంటే మంచి నౌకాబలాన్ని సమకూర్చుకోవలసి వుంది. ఇందుకు పాశ్చాత్య రాజ్యాలు తోడ్పడనివక్షంలో, భారతదేశం విదిగా రష్యా సహాయాన్ని పొందవలసి వుంటుంది. ఈ పరిస్థితితో రష్యాకు రక్షణమంత్రి శ్రీ బరన్‌యాత్ర పాశ్చాత్య రాజ్యాలలో కొంత ఆలజడిని కల్గించింది. ఢిల్లీలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ ఇటీవల ప్రధానమంత్రి కలుసుకొన్నప్పుడు "మిక్ ప్రాజెక్టునకు ఏ కారణంచేతనైనా దెబ్బతింటే అమెరికా హెచ్ ఎఫ్-24 అభివృద్ధికి సహాయం చేస్తుందని మాట ఇచ్చినట్లు అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

భద్రాద్రిఆలయం పునర్నిర్మాణం మంత్రివర్గ నిర్ణయంపై తెన్నేటి హర్షం

హైదరాబాద్, ఆగస్టు 27: భద్రాద్రి ఆలయం పునర్నిర్మాణం పండర్భమున పరిష్కార నిర్ణయం చేసినందుకుగాను శ్రీ తెన్నేటివిశ్వనాథం ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గాన్ని అభినందించారు.

ఈ సందర్భమున ఒకప్రకటనలో ఆయన ఇలా చెప్పారు. "పాలప్రమాణాలను మార్చాలని నిశ్చయించినందుకు గాను మంత్రివర్గమును అభినందించవలసి ఉంది. రామ, రామానుజ పీఠము, కంచికామకోటి పీఠము అధివలం సంపూర్ణంగా నా వాదము పరిష్కరించగా రుజువు అయింది. ఈ సందర్భమున ముఖ్యంగా ముఖ్యమంత్రిని అభినందించవలసి ఉంది. తమ నిర్ణయం సక్రమంగా అమలు జరుగుటకుగాను ప్రత్యేకమైన ఒక సాంకేతిక ఉద్యోగినికూడా నియమించగలరని ఆశిస్తున్నాను"

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.Sri Ramulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.

దక్షిణ వియత్నామ్ అధ్యాన్న పరిస్థితి

'అంతిమ అధ్యాయమే'నని కాంబోడియారాజు ప్రకటన

నాంపెన్, ఆగస్టు 31: దక్షిణ వియత్నామ్‌లో అంతా అధ్వాన్నంగానే వున్నదనీ, ఇదే అంతిమ అధ్యాయ మనవచ్చుననీ కాంబోడియా రాజ్యాధిపతి నొరొదమ్ సిహనౌక్ అన్నారు.

కాంబోడియా జాతీయ కాంగ్రెస్‌ను ప్రారంభిస్తూ శ్రీ సీహనౌక్ ఇంకా ఇట్లా అన్నారు: ఇండో చైనాపై అంతర్జాతీయ సమావేశం జరిగితీరవలసిన సమయంవచ్చింది. ఆంగ్లో శాక్సన్లు ఇంకేమాత్రం తాత్సారం చేసినా వారికి దక్షిణవియత్నాములోనూ, ఆగ్నేయాసియాలోనూ కూడా నిలవ నీడ లేకుండా పోతుంది.

వియత్నామ్ రాజధాని సైగాన్‌లో తాత్కాలికప్రధాని నుయన్‌జావాన్ ఓన్ పత్రికల వారితో మాట్లాడుతూ జనరల్ నుయన్‌ఖాన్ ఇంకా దేశానికి ప్రధాని అని చెప్పారు.

30 వేలమంది కాథలిక్కులు, గత గురువారం కాల్పులలో మృతి చెందినవారిపట్ల సంతాపసూచకంగా పెద్ద వూరేగింపు జరిపారు. అల్లరులు ఏమీ జరుగలేదు.

దక్షిణ వియత్నాం మత కలహాలు; రస్క్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 31: దక్షిణ వియత్నాంలో కేథలిక్కులు, బౌద్ధులు తమ విరోధానికి స్వస్తిచెప్పి వీట్కాంగ్ గెరిల్లాలను ఓడించటానికి ఏకం కావలసిందిగా అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ విన్నర్రాత్రి విజ్ఞప్తి చేశారు.

టెలివిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన విజయం లభించేంతవరకు దక్షిణ వియత్నాంలో మత సంబంధమైన విరోధాలకు స్వస్తి చెప్పబడాలని అమెరికా భావిస్తున్నదని తెల్పారు.

దక్షిణవియత్నాంలోని ఏ వర్గంకూడా తమ సమస్యలకు హనాయ్ (ఉత్తర వియత్నాం రాజధాని) సహాయాన్ని కోరటంలేదని, ఆ కారణంగా వీట్కాంగ్ గెరిల్లాలపై జరుపుతున్న పోరాటంలో విజయం తథ్యమని అమెరికా గట్టిగా విశ్వసిస్తున్నదని శ్రీ రస్క్ చెప్పారు.



స్వంత వ్యవసాయ క్షేత్రాల ద్వారా దేశాభివృద్ధికికృషి

వ్యవసాయవిద్యార్థులకు శ్రీ పుల్లారెడ్డి హితవు: విద్యా విధానంలో తరుచు మార్పులుఅనూహ్యమని వ్యాఖ్య

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఆగస్టు 31: వ్యవసాయ కళాశాలల్లో విద్య నభ్యసించినవారు ఉద్యోగాలకై ప్రాకులాడక, స్వశక్తిపై ఆధారపడి స్వంత వ్యవసాయక్షేత్రాలద్వారా దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఓ. పుల్లారెడ్డి ఉద్బోధించారు.

గత శుక్రవారం ఇక్కడ శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల హాస్టలు నూతన భవనములకు ప్రారంభోత్సవము జరిపిన సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"విద్యార్థులు తమ విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలి. తమ వ్యక్తిత్వాన్ని, విజ్ఞతను నిలుపుకోవాలి. విద్యాలయములనుండి వెళ్లేటప్పుడు సంపూర్ణులుగా, ఉత్సాహవంతులుగావెళ్లి, తమ ప్రాంతాలకు, దేశానికి, తమ క్షేమానికి ఉపయోగపడేలాగున కృషి చేయాలి.

విద్యా విధానంలో అడుగడుక్కూ ఎందుకు మార్పులు చేయాల్సి వస్తున్నదో వాకు అర్థం కావడంలేదు. బాగా ఆలోచించి ఒకసారి మార్పు జరిపితే, దాని మంచి చెడ్డలు ఎలా ఉంటాయో దేశం మొత్తంమీద గమనించాలి. దాని ఫలితాలను, పరిణామాలు పరిశీలించాలి. అప్పుడు అవసరమైతే మార్పు కోవాలి. కాని అనుకొన్న మార్పు అమలు పరుచకమునుపే, అది ఆలోచన స్థాయిలో ఉన్నప్పుడే, మరొక మార్పుకై ఆలోచనలు చేయడం జరుగుతున్నది.

అధ్యాపకులలో నిరుత్సాహం, నిస్తేజము బయలుదేరింది. వారు విద్యార్థులను ఉత్సాహపరచలేకపోతున్నారు. పుస్తకంలో ఉన్నది చదవడంకాదు ఉపాధ్యాయునిపని. అంతమాత్రమే అనుకుంటే విద్యార్థులే చదువుకోగలరు. విద్యార్థులలోని సృజనాత్మక శక్తులను పెంపొందించుటకు, వారిలోని విశిష్టతను, వ్యక్తిత్వమును అభివృద్ధిపరచి వారి సంపూర్ణ జీవితమునకు ఉపాధ్యాయులు దోహదం కావాలి. విద్యార్థులలో సరైన దృక్పథాన్ని, సాంఘిక దృష్టిని పెంపొందించాలి.

ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణమూర్తి శ్రీ ఓ. పుల్లారెడ్డికి, కాలేజీకి సంబంధించిన విషయాలన్నిటిని వివరించారు. శ్రీ ఎ. సూర్యనారాయణమూర్తి (డిప్యూటీ వార్డెన్) నివేదిక చదువుతూ, మొత్తం రు. 7 లక్షల 8 వేల ఖర్చుతో ప్రథమంగా ఏర్పాటు చేసిన ఈ హాస్టలు భవనము 100 మంది విద్యార్థులకు మాత్రము సరిపోతుందనీ, ఇంకనూ 220 మంది విద్యార్థులకు అవసరమైన మరో రెండు హాస్టళ్లూ, వంటశాల, భోజనశాలలను, నీటి సరఫరా ఏర్పాట్లను చేయవలసి ఉన్నదని చెప్పారు.

వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ వామనరావు మాట్లాడుతూ, విద్యార్థులు విద్య నేర్చుకోవడంతోపాటు, వివిధ కార్యక్రమాలలో పాల్గొని తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు.

విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పార్థసారథి విద్యార్థుల సాంస్కృతిక, వ్యాయామ, విద్యా కార్యకలాపాల సమీక్షను చదివారు. శ్రీ బి. నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఈ ఏడాది జూలైనుండి పని చేయడం ప్రారంభించినది. అంతవరకు ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వ విద్యాలయాలక్రింద ఉండిన వ్యవసాయ కళాశాలలు, వెటర్నరీ కాలేజీలు, హోంసైన్సు కళాశాలలు వ్యవసాయ విశ్వ విద్యాలయానికి అనుబంధం గావడం జరిగింది, వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రథమ ఉపాధ్యక్షులుగా నియమితులైన శ్రీ పుల్లారెడ్డి, వివిధ కళాశాలలకు సంబంధించిన సర్వ విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారు.

కూలివాని మృతి

మద్రాసు, ఆగస్టు 31: గత సాయంత్రం మద్రాసునుండి పూనమల్లికిపోయే ఒక లారీ మదురాయ్‌వాయిల్ దగ్గర బోల్తా కొట్టిన ఫలితంగా ఆ లారీమీద ఉండిన ఒక కూలివాడు మరణించాడు.

నాసర్‌తో చర్చలపట్ల మకారియోస్ సంతృప్తి

కైరో, ఆగస్టు 30: నిన్న రాత్రి తాము శ్రీ నాసర్‌తో జరిపిన చర్చల పర్యవసానం తమకు చాలా సంతృప్తిని కల్గిస్తున్నదని సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్ పేర్కొన్నట్లు కైరో రేడియో ప్రకటించింది.

ఈ చర్చలయొక్క ఫలితం రేపటి ఉదయం (సోమవారం) ప్రకటించబడే సమిష్టి ప్రకటనలో తెలియచేయబడుతుందని శ్రీ మకారియోస్ అన్నారు.

నేడు శ్రీ మకారియోస్ మధ్యాహ్నంలోగా పత్రికాగోష్ఠి నల్పుతారని రేడియో తెల్పింది.

నిన్న రాత్రి ఉభయదేశాధిపతులు గంటసేపు మాట్లాడుకున్నారు. రేడియో అంతకు మించి వివరాలను యివ్వలేదు.

రాయిటర్ విలేఖరి ఇంకా యిలా వ్రాస్తున్నారు:—

ఉభయులు పరస్పరావగాహన ధోరణిలో విషయాలను చర్చించుకున్నట్లు సైప్రస్ అధ్యక్షుడు తెల్పారు. ఆయన యు. ఏ. ఆర్. ప్రధాని శ్రీ అలీబ్రీనికూడా కలుసుకున్నారు. శ్రీ మకారియోస్ శుక్రవారం రాత్రి ఇక్కడకువచ్చారు. ఇప్పటిపరకు ఉభయ అధ్యక్షులు మూడుసార్లు కలుసుకున్నారు. ఏ విషయాలపై మాట్లాడుకున్నదీ ఉభయ పక్షాలలో ఒక్కరుకూడా బైటపెట్టలేదు.

అయితే వారు చర్చించుకున్న ముఖ్యవిషయాలలో సైప్రస్‌లోని బ్రిటిష్ స్థావరాల సమస్య ఉన్నదని కొందరు పరిశీలకవర్గాలవారు అంటున్నారు.

శ్రీ నాసర్ శ్రీ మకారియోస్‌కు ఆయుధ సహాయంకన్నా రాజకీయసహాయం ఇప్పటానికే ముందుకురావచ్చునని లండన్‌లోని మధ్యప్రాచ్యవ్యవహారాల పరిశీలకులు భావిస్తున్నారు.

(పి. టి. ఐ. నాఫెల్)

అనధికార సంస్థలచే ప్రణాళికా ప్రచారం

పరిశీలన సంఘం రాక

హైదరాబాద్, ఆగస్టు 29: ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్న అనధికార సంస్థలు ప్రణాళికా కార్యక్రమాల ప్రచారమును ఇంతవరకు చేస్తున్నదీ పరిశీలించే నిమిత్తము కేంద్రసమాచార మంత్రిత్వము ఏర్పాటు చేసిన సంఘం నిన్న ఇక్కడికి వచ్చారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ సమంత అధ్యక్షులుగా ఉన్న ఈ సంఘంలో జర్నలిస్టు శ్రీ జె.ఎస్ సహాని సభ్యులుగాను శ్రీ ఎన్.ఎన్. వెంకోబరావు కార్యదర్శి సభ్యులుగాను ఉన్నారు.

సాయంత్రముఈ సంఘం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తిని కలుసుకొని రాష్ట్రంలో ని ప్రణాళికా ప్రచారమును గూర్చి చర్చించారు. మర్నెర్లలోని భారత్ సేవక్ సమాజమువారి కేంద్రమును సందర్శించారు. అన్వరుల్ ఉలూం కళాశాల ప్రణాళికా గోష్ఠిలో చర్చించారు.

విచారణ సంఘం సభ్యులు నారాయణగూడాలోని ఆల్.బి.వి.ఆర్ స్త్రీల కళాశాలను సందర్శించి వక్రిత ప్రతినిధులను, భారత్ సేవక్ సమాజ్ లాంటి అనధికార సంస్థల ప్రతినిధులను కలుసుకున్నారు.

వై.ఎం.సి.ఎ. లో కమిటీ సభ్యులు 'ప్రజాబాహుళ్యంతో ఆదీతి నిర్మాణం' గూర్చి జరిగిన చర్చకు హాజరయ్యారు. పంచవర్ష ప్రణాళిక ప్రచార ప్రాంతీయ కార్యాలయంలో శ్రీ పి.వి.ఎన్. రావు పత్రికా ప్రతినిధులకు సంఘం సభ్యులను పరిచయం చేశారు.

ఈ సంవత్సరం డిసెంబరులో ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించదమన్నట్లు సంఘం అధ్యక్షులు తెలియచేశారు. ఈ సంఘం ఇంతవరకు ఉస్మాని, బెంగాల్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలను సందర్శించినట్లు ఇంకా బీహారు, మైసూర్‌లతో బాటు మరో 7 రాష్ట్రాలకు వెళ్లనున్నట్లు తెప్పారు.

ఆజాంజాహి మిల్లు కార్మికుల యూనియన్

పరంగల్, ఆగస్టు 28: ఆజాంజాహి మిల్స్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ బండారు నాగభూషణరావు ఎన్నికైనట్లు ప్రకటించబడినది. (స్వ. వి.)

మలేసియా ప్రజల సమైక్యత అవిచ్ఛిన్నం

ప్రథమ వార్షికోత్సవసభలో తుంకూ ఉద్ఘాటన

కౌలాలంపూర్, ఆగస్టు 31: మలేసియాకు వ్యతిరేకంగా ఇండోనేసియా కొనసాగిస్తున్న ఎదుర్కోలు విధానానికి అర్థమేమైనప్పటికి, అది ఏరూపం ధరించినప్పటికి మలేసియా ప్రజలసౌఖ్యాన్ని సమైక్యతను అది అణిచివేయజాలదని ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ నేడు ఉద్ఘాటించారు.

ఈ నూతన సమాఖ్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఇచ్చిన ఒక సందేశంలో తుంకూ ఇంకా ఇలాఅన్నారు. "ఇండోనేసియా సాగిస్తున్న దుండగాలు, శత్రు చర్యలవల్లగాని, అది జరుపుతున్న దండయాత్రల దుర్మార్గము, విధ్వంస కార్యకలాపాల వల్లగాని, మనకు మన దేశంమీద, ప్రజలమీద కల విశ్వాసాన్ని దెబ్బతీయజాలవు"

మలేసియా సమాఖ్య మలయా, సింగపూర్, సారవాక్, సాబాలతో ఏర్పాటైంది. కోటిమంది జనం ఈదేశంలో ఉన్నారు.

ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ముందు జాగ్రత్తకోసం కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రభుత్వ భవనాల వద్ద పెద్దపెద్దవి కాపలా ఏర్పాటుచేశారు. కొన్నిచోట్ల రోడ్లమీద అవరోధాలు ఉంచారు, జెండాలతో అలంకరింపబడిన వీధులలో సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

విధ్వంస కార్యకలాపాలుగాని, కొత్తగా ఇండోనేసియా గెరిల్లాలు దిగటంగాని జరుగవచ్చునని వారంరోజులుగా వదంతులు వ్యాపించాయి.

10 వేలమంది బాలబాలికలు సమావేశం కావటంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి మలేసియా రాజదంపతులు, తాయ్‌లాండ్ రాజమాతరావు భాయ్‌బర్నీ, ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌ఉత్సవాలలో పాల్గొన్నారు. సుమారు 10 వేల మంది జనం ఈ ఉత్సవాలను తిలకించారు.

మద్రాసు జైలు డిపార్టుమెంటు టెండరు నోటీసు

కోయంబత్తూరు, సేలం, వేలూరు సెంట్రలు జైళ్ల మాన్యుఫ్యాక్చరీ స్కీములకు 1-10-64 నుండి 31-10-65 వరకు నువ్వులను నువ్వులు చేయుటకు సీలు వేసిన టెండరులు 22-9-1964 తేది మధ్యాహ్నం 3 గం॥0 గంటలవరకు కోరబడుచున్నవి. రేట్లను మెట్రిక్ యూనిట్లలోనే తెలుపవలయును. టెండర్లను సీలువేసిన కవర్లలోనే రిజిస్టరు పోస్టు, అక్నాలెడ్జిమెంటు డ్యూతో కవర్లపై "Tender for the supply of gingelly seeds to the ....." (టెండరు పంపబడుచున్న సంస్థ పేరును వ్రాయవలయును) అని వ్రాసి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, మద్రాసు వారి పేరు మీదుగ పంపవలయును.

అందుకొనబడిన అన్ని సీల్డు టెండరులు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ వారితో మద్రాసు-7 లోని వారి కార్యాలయమునందు 23-9-64 తేది ఉ॥11-00 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు, టెండరు షరతులు, స్పెసిఫికేషనులు వగైరాలు వాటికై నిర్ణయించబడిన రుసుమును చెల్లించి ఆయా సంస్థలకుచెందిన సూపరింటెండెంట్లనుంచి వేరుగా పొందవచ్చును. చెల్లింపబడిన సొమ్ము వాపసు యివ్వబడదు.

(సం) ఎమ్. బాలకృష్ణ మీనన్
ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్
మద్రాసు, 67, డా॥ అలగప్పచెట్టియార్‌రోడ్, మద్రాసు-7
తే. 24-8-64.

శ్రీదేవి పిక్చర్స్ వారి
దొంగలు-దొరలు
దర్శకత్వం B.R. పంతులు
పూర్ణా రివిజ
Studio Kathan

బహిష్టు రోజులలో అతకు నొప్పిగా వుండేది

నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ నొప్పులుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా ఉపశమనం కలిగిస్తుంది. తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జలుబు, మామూలు అస్వస్థతలు మొదలైనవాటి నివారణకు ఎల్లప్పుడూ సారిడన్ వాడండి.

ఒకే ఒక
సారిడన్ 'రోష్'
నొప్పిని పోగొట్టును, నీదదేర్చును, నవోత్సాహమును కలిగించును

ఒకే ఒక సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 పైసలు

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

JWT VT 1849